بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadr.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10
సంచిక : 16
వార్షిక చందా 600/-రూ॥

17 ఏప్రిల్ 2025 క్రీ, శ. - 17 షహాదత్ 1404 హి, శ.
18 షవ్వాల్ 1446 హి,ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا رَاَ الَّذِیۡنَ ظَلَمُوا الۡعَذَابَ فَلَا یُخَفَّفُ عَنۡہُمۡ وَلَا ہُمۡ یُنۡظَرُوۡنَ ○

**అనువాదం: అన్యాయము చేసిన వారు ఆ శిక్షను చూసినప్పుడు దానిని వారి నుండి తగ్గించబడదు. వారికి వ్యవధి ఇవ్వబడదు.**

**(అన్నహల్ : 86)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హాందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇక భయపడునట్టి స్థానమిది. అబూజహల్‌ను ఏ కారణం కోల్పోవునట్లు చేసింది........అల్లాహ్ తాలాను దర్శించుకొను కన్నులు, ఆలకించునట్టి చెవులు, అర్థం చేసుకోను మనస్సు లేనంత వరకు ఏ వ్యక్తి కూడ ఏ ప్రవక్త, ఏ అవతారపురుషుడి సందేశాల నుండి ఏ మాత్రం ప్రయోజనాన్ని పొందలేడు.**

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు:

ఎవరికైతే అల్లాహ్ తాలా పుణ్యమైన, పావనమైన స్వభావమును అనుగ్రహించాడో, ఎవరిలోనైతే ఉత్తమమైన సామర్థ్యములు ఉంటాయో వారికి అనేక సంకేతాల ఆవశ్యకతయే ఉండదు. కేవలం ఒకే సంకేతముతో వారు అసలు ఉద్దేశాన్ని మరియు లక్ష్యాన్ని అర్థం చేసుకుంటారు మరియు గమ్యానికి చేరుకుంటారు. హాc పావనమైన మరియు ఉత్తమమైన సామర్థ్యములు లేనివారు, అల్లాహ్ ఉనికిపై నమ్మకం, విశ్వాసం లేనివారు కేవలం తమ స్వప్రయోజనపరమైన ఆలోచనలను అనుసరిస్తుంటారు. వారు ఎంతటి మూర్ఖత్వంలో పడి ఉంటారనగా, ఒకవేళ వారికి ప్రవక్తలందరు సమావేశమై, ఒక వేదికపై నిలబడి ఎంతగా హితోపదేశం చేసిన కూడ వారు ఎలాంటి ప్రయోజనంను పొందలేరు.

ఈ కారణం వలనే ప్రతి ప్రవక్త మరియు అవతార పురుషుడు అవతరించినప్పుడు ప్రజలు రెండు వర్గాలలో విడిపోతుంటారు. ఒక వర్గం వారికి సహృదయులని నామకరణం చేయబడగా, మరొక వర్గం వారికి అనుమానితులు అని పిలువ బడుతారు. ఈ రెండు వర్గాల ప్రజలు ఉపదేశాలు, హితబోధల పరంగా ప్రవక్తలు అలైహిముస్సలాంల ముందు సమానంగా ఉన్నప్పటికి సహృదయుల వర్గం వారు ఎన్నడు లోభితనంను ప్రదర్శించరు. పూర్తి స్థాయిలో హితోపదేశ హక్కును చెల్లిస్తుంటారు. సహృదయులకు హితోపదేశం చేసినట్లు అనుమానిత వర్గానికి కూడ హితోపదేశం చేయబడుతుంది. కాని సహృదయులు మాత్రం వినికిడి గుణంను కల్గి ఉంటారు, కావున వారు శ్రద్ధగా ఆలకిస్తారు, తిలకించు గుణంను కల్గి ఉంటారు కావున, కేంద్రీకరణతో చూస్తుంటారు. మనస్సును కల్గి ఉంటారు కావున, విషయాన్ని అర్థం చేసుకుంటారు. కాని అనుమానుత వర్గీయులు మాత్రం ఆలకించుటకు వినికిడి గుణంను, సందర్శించుటకు తిలకించు గుణంను, అర్థం చేసుకొనుటకు మనస్సును నిర్మలమైన మనస్సును కల్గియుండరు. అందువలనే వారు కోల్పోతారు.

మక్కాకు చెందిన నేల ఒకే స్వభావమును కల్గియున్నది. ఆ నేలపైనే అబూబకర్ రజియల్లాహు అన్హ్ మరియు అబూ జహల్‌లు జన్మించారు. మక్కా అనగా నేటి మక్కాయే. ప్రపంచ నలుమూలలలో ఉన్నటు వంటి అన్ని వర్గాలకు, అన్ని స్థాయిలకు చెందిన మానవులందరు అక్కడే ఏకమవుతారు. ఆ నేలపైనే ఈ ఇద్దరు మహానుభావులు జన్మించారు. వారిలో మొదట ప్రస్తావించబడిన మహానుభావుడు మాత్రం తన భాగ్యము మరియు భక్తి వలన మార్గదర్శనమును పొంది సత్యవంతుల పరిపూర్ణ స్థాయికి చేరుకున్నారు. రెండవ వ్యక్తి మాత్రం తన దుష్కార్యములు, దుష్టత్వములు, అజ్ఞానం, అనూయల వలన సత్యమును తిరస్కరించుటలో చిరస్థాయిలో నిలిచిపోయాడు.

బాగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మహత్యములు రెండు రకాలు. ఒకటి కరుణామయుడి మహత్యము. రెండవది షైతాన్‌ది. కరుణామయుడి మహత్యము వలన మానవుడు ఆకాశం నందు గౌరవ మర్యాదలను పొందుతాడు. అదే విధముగా షైతాన్ మహత్యములను అనుసరించు వారు షైతాన్ వారసులుగా పేరు గడిస్తుంటారు.

మొత్తానికి ఒక చోట ఇరువురు జన్మించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరి పట్ల వివక్షతను చూపలేదు. అల్లాహ్ తాలా అవతరింపజేసిన ఆదేశాలన్నింటిని అందరికి సమాన స్థాయిలో చేరవేశారు. కాని దురదృష్టవంతులు, ఆయోగ్యులు భాగ్యమును కోల్పోయారు. సహృదయులు మార్గదర్శనంను పొంది మహోన్నతులుగా నిలిచారు. అబూ జహల్ మరియు అతని మిత్రులు రెండు పదుల సంఖ్యలో సంకేతాలను చూశారు. దైవానుగ్రహాలను, శుభములను తిలకించారు. కాని అవి వారికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేక పోయాయి.

ఇక భయపడునట్టి స్థానమిది. అబూజహల్‌ను ఏ కారణం కోల్పోవునట్లు చేసింది. అతడు ఒక గొప్ప వైభవోపేతుడైన ప్రవక్త కాలంను పొందాడు. అట్టి కాలమును పొందుటకు ప్రవక్తలే పరితపించేవారు. హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాము నుండి చివరి ప్రవక్త వరకు అందరు పరితపించారు. కాని వారిలో ఏ ఒక్కరికి ఆ కాలం లభించలేదు. అన్ని కాలముల కంటే ఎంతో శుభప్రదమైన కాలమును ఈ దుష్టుడు, దుర్మార్గుడు పొందాడు కాని అట్టి కాలము నుండి ఎలాంటి ప్రయోజనంను పొందలేదు. దీని ద్వారా స్పష్టముగా బహిర్గతమయ్యే మరియు భయకంపితులను చేసే విషయమేమనగా, అల్లాహ్ తాలాను దర్శించుకొను కన్నులు, ఆలకించునట్టి చెవులు, అర్థం చేసుకోను మనస్సు లేనంత వరకు ఏ వ్యక్తి కూడ ఏ ప్రవక్త, ఏ అవతారపురుషుడి సందేశాల నుండి ఏ మాత్రం ప్రయోజనాన్ని పొందలేడు. కావున నేను మరల తెల్పు విషయం మరియు వాస్తవం ఏమిటనగా, భాగ్యము రెండు రకాలుగా ఉంటుంది. శ్రేష్టమైన సామర్థ్యములను కల్గియున్నవారు, ఇతర్ సీసా నిండియున్నట్లుగా మార్గదర్శనంను, సౌభాగ్యమును పొందునట్టి స్వభావాలతో నిండియున్నవారు, నూనే, బత్తి అన్ని సిద్ధముగా ఉన్నట్లు నిండి ఉంటారు. కేవలం ఒక చిన్న మంట అవసరం ఉంటుంది. ఒక చిన్నపాటి ప్రయత్నం మరియు రాజేసుకోవడం వలన (దీపం) వెలిగినట్లుగా (వారుకూడ) వెలుగుతుంటారు.

అబూబకర్ రజియల్లాహు అన్హు స్వభావంలో సౌభాగ్యపు నూనే, బత్తి మొదటి నుండే ఉన్నాయి. అందుకే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన బోధనల వలన ఆ స్వభావం వెంటనే ప్రభావితమైన ప్రకాశించసాగింది. అందుకే వారు హుజూర్ (స) తో ఎలాంటి వాదోపవాదనలు చేయలేదు. ఎలాంటి సంకేతమును, మహత్యమును చూపమని కోరలేదు. విషయం తెలుసుకున్న తరువాత కేవలం “మీరు ప్రవక్తుత ప్రకటన చేశారా?” అని మాత్రమే అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “ అవును ” అని సమాధానం ఇవ్వగానే , “నేను అందరికంటే ముందుగా విశ్వసించుతున్నాను ” ఇందుకు మీరే సాక్షి అని పలికారు. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 50, ఎడిషన్ 2018, ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలు:

### ఇస్తఖార యొక్క ప్రాధాన్యత:

● హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా (అన్సారి) ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగానైతే ఖుర్ఆన్ కరీం యొక్క అధ్యాయములను బోధించే వారో అదే విధముగా అన్ని పనులు చేపట్టుటకు ముందు ఇస్తఖార చేయమని సూచించేవారు.

**(బుఖారి కితాబు త్తహజ్జుద్, బాబ్ మా జాఅ ఫిత్తతవ్వుఇ మస్న మస్న)**

### ముందుగా నమాజ్‌ను గూర్చి ప్రశ్నించబడును.

● హజ్రత్ అబూహురైర రజి ఇలా ఉల్లే ఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రళయ దినము న అన్నింటి కంటే ముందుగా ప్రశ్నించ బడు అంశము నమాజ్. ఒకవేళ నమాజ్‌ల లెక్కసరి తేలినచో అతడు సఫలీకృతుడు మరియు మోక్షము పొందిన వాడగును. లేనిచో నష్ట పోయినవాడు, శిక్షింపబడు వాడుగను.

**(సునన్ తిర్మిజి అబువాబు స్వలాతు బాబ్ మాజాఅ అన్ అవ్వల మా యుహాసిబు)**

### దైవ ప్రవక్త (స) గారి మానవ సేవా దృక్పథం.

● హజ్రత్ సుహైల్ బిన్ హనీఫ్ రజియల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేద మరియు బలహీన ముసల్మానుల వద్దకు చేరుకునేవారు. వారిని పలుకరించేవారు, వారిలో అనారోగ్యముగా ఉన్నవారిని పరామర్శించేవారు. మృతి చెందినవారి జనాజలో పాల్గొనేవారు.

**(కంజులుల్ ఆమాల్, సంపుటి 7, పేజి 155, హదీస్ సంఖ్య 18491)**

**ఈ సంచికలో ...**

**08 నవంబర్ 2024 నాటి జుమా ప్రసంగం గలదు. ...2 వ పేజిలో**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గొప్ప గొప్ప సామ్రాజ్యాలు కూడా చివరికి ఆర్థిక విరాళాలపై నడుస్తాయి. ఒకే తేడా ఏమిటంటే, ప్రపంచ సామ్రాజ్యాలు బలవంతంగా పన్నులు విధించి వాటిని వసూలు చేస్తాయి, అయితే ఈ సందర్భంలో, మనం దానిని ఒకరి ఇష్టానికి మరియు ఉద్దేశ్యానికి వదిలివేస్తాము. ఆర్థిక విరాళాలు అందించడం అనేది విశ్వాసం పెరుగుదలకు దారితీస్తుంది మరియు ఇది ప్రేమ మరియు నిజాయితీతో కూడిన చర్య."

---

ప్రపంచం ప్రాపంచిక సుఖాలను కోరుకోవడంలో మరియు సంపదను కూడబెట్టుకోవడంలో మునిగిపోయింది, అయితే అహ్మదీయులు మాత్రం ఆర్థిక త్యాగాలు చేయడానికి చాలా ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంటారు. మరియు అట్టి త్యాగాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు.

---

ముఖ్యంగా పేదలు అపారమైన త్యాగాలు చేస్తూ చందాలు చెల్లిస్తుంటారు. బయటికి వారి చందాలు నగదు పరంగా, ద్రవ్య పరంగా చిన్నవిగా అనిపించినప్పటికీ, అల్లాహ్ దృష్టిలో, వారు చాలా పెద్ద పెద్ద త్యాగాలు చేసినవారిగా పరిగణించబడుతారు.

---

ఆర్థిక త్యాగాలు చేయడం వలన అల్లాహ్ యొక్క ప్రసన్నతను సంపాదించడంతో పాటు, వారు అన్ని రకాల భయాల నుండి రక్షించబడుతారని మరియు వారి అవసరాలను కూడా తీర్చబడుతాయనే స్ఫూర్తి సుదూర, పేద దేశాలలో నివసించే ప్రజలలో కూడా ఉంది.

---

ఈ త్యాగాలు చేసేవారు ఇస్లాంను వ్యాప్తి చేయడానికి జరుగుతున్న పని యొక్క శుభముల నుండి ప్రయోజనం పొందుతున్నారు. ప్రజలు అహ్మదీయత్‌ను అంగీకరించే చోట, లేదా జమాత్ సాహిత్యం, బోధన లేదా జామియాల కోసం డబ్బు ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ సహాయకులకు ఈ ఖర్చుల ప్రతిఫలం కూడ లభిస్తుంది. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై తన అనుగ్రహాలను ప్రసాదిస్తూనే ఉంటాడు.

---

ల్లాహ్ దయతో తహిరీక్-ఎ-జాదిద్ యొక్క 90వ సంవత్సరం ముగిసింది మరియు మనము 91వ సంవత్సరంలోకి ప్రవేశించాము.

---

అల్లాహ్ దయవల్ల జమాత్ సభ్యులకు మొత్తం17.98 మిలియన్ల త్యాగం చేసే అవకాశం లభించింది. ఇది గత సంవత్సరం కంటే 7 లక్షల 89,000 పెరుగుదల.

---

**ఆర్థిక త్యాగాలు చేసిన వారందరికీ అల్లాహ్ ప్రతిఫలమిచ్చుగాకా! మరియు వారి సంపద మరియు జీవితాలను ఆశీర్వదించుగాకా! మరియు వారు ఎల్లప్పుడూ తమ జీవితాలను ఉత్తమ రీతిలో గడుపుదురు గాకా!. వారి పిల్లలు మరియు భవిష్యత్ తరాలు వారి కళ్ళకు ఆనందంగా మారాలి గాకా!. వారు అల్లాహ్ సామిప్యతలో పెరుగుతూనే ఉండాలి. అల్లాహ్ దానిని అలా చేయుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 నవంబర్ 2024, ( 08 నభువ్వత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఎవరైతే తమ సంపదను రాత్రివేళలో, పగటి వేళలో, రహస్యముగా, బహిర్గతముగా ఖర్చు చేయుదురో అలాంటి వారి ప్రతిఫలము వారి సంరక్షుడైన అల్లాహ్ వద్ద ఉన్నది. వారు ఎన్నడు భయపడరు, బాధపడరు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదీయ సమాజం అల్లాహు తాలా ఆదేశానుసారం ఆర్థిక త్యాగాలు చేయడంలో రాణిస్తుంది. జమాఅత్‌లో అనేక రకాల చందాలు ఉన్నాయి. చందా 'ఆమ్', చందా వసియ్యత్ వంటి వివిధ తప్పనిసరి చందాలు కూడా ఉన్నాయి. అదనంగా, తహిరీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జాదిద్ పథకాలు ఉన్నాయి. అవసరం ఉన్న చోట, అహ్మదీయ సమాజ సభ్యులు నిజాయితీ మరియు భక్తితో ఆర్థిక త్యాగాలు చేయడంలో రాణిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయనే భయం లేకుండా వారు ఈ త్యాగాలను రహస్యంగా మరియు బహిరంగంగా చేస్తున్నారు. ఈ రోజుల్లో, ప్రపంచం ప్రాపంచిక సుఖాలను కోరుకోవడంలో మరియు సంపదను కూడబెట్టుకోవడంలో మునిగిపోయింది, అయితే అహ్మదీయులు మాత్రం ఆర్థిక త్యాగాలు చేయడానికి చాలా ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంటారు. మరియు అట్టి త్యాగాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. రహస్యంగా త్యాగాలు చేసే వారు కొందరు ఉన్నారు, వారు తమ త్యాగాలను గూర్చి ఎవరికి తెలియకూడదని కోరుకుంటారు. అహ్మదీయ సమాజంలో ఎక్కువ మంది తక్కువ ఆదాయాన్ని కలిగినవారే ఉన్నారు మరియు సగటు వేతనం సంపాదించే వారే ఎక్కువగా ఉంటారు. అయితే, నేను చెప్పినట్లుగా, అసాధారణ త్యాగాలు చేసే వ్యక్తులు కూడ ఉన్నారు. అంతేగాకా జమాత్ చాలా అర్థిక పథకాలను ప్రవేశపెట్టింది, మరి మా ఆదాయం పరిమితంగా ఉంది, మేము ఎక్కడి నుండి చందా చెల్లించాలని ఎన్నడు ఆందోళనకు గురికారు. పైగా ఎంతో ఉత్సాహంగా మరియు భక్తితో వారు త్యాగాలు చేస్తుంటారు. కొంతమంది ఎక్కువ త్యాగాలు చేస్తారని నాకు తెలుసు. వాస్తవానికి, వారు ఆకలితో ఉంటూ, భోజనం తగ్గించుకొని, వారి పిల్లల ఖర్చు తగ్గించుకొని, ఈ త్యాగాలను చేస్తారని చెప్పాలి. అయినప్పటికీ, తాము త్యాగాలు చేస్తున్నామని లేదా తమపై ఎందుకింత భారం మోపబడుతుందని, తమకు కూడ కొన్ని అవసరాలు ఉన్నాయని గాని ఎన్నడు వ్యక్తపర్చలేదు. ఇప్పుడు మాకు అవసరం ఉన్నది కావున జమాఅత్ మాకు సహాయం చేయాలని కూడ ఎన్నడు భావించలేదు. వారు ఎన్నడూ ఎటువంటి సహాయాన్ని కోరుకోలేదు. ఒకవేళ ఏదేని అత్యవసర పరిస్థితి వచ్చిన కూడ అడగడానికి చాలా సంకోచిస్తారు మరియు వినయంతో ఉంటారు, అడిగినచో రుణం రూపంలోనే అడుగుతారు.

కొంతమంది ఆర్థిక త్యాగాలలో భాగస్వాములు కావడం కోసం ఈ పద్ధతిని కూడా అవలంభించారు: వారు ఆర్థిక త్యాగాల కోసం ఒక డబ్బాను ఏర్పాటు చేసుకోని, ప్రతి సంవత్సరం, లేదా వారికి ఆదాయం వచ్చినప్పుడు గాని, ఆ డబ్బాలో దాచుకుంటారు. అలా సంవత్సరం చివరిలో కూడబెట్టిన నగదును చందాగా చెల్లిస్తుంటారు. హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారు తహిరీక్-ఎ-జాదిద్ పథకాన్ని ప్రారంభించినప్పుడు, ప్రజలు సరళమైన జీవితాన్ని గడపాలని వారు రజి ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే వారు రజి "సాధారణ జీవితాన్ని గడపండి, మీ డబ్బును ఆదా చేసుకోండి మరియు తదనుగుణంగా ఖర్చు చేయండి" ఇలా అన్నారు దాని ఫలితంగా, చాలామంది చాలా సరళమైన జీవితాన్ని గడుపుతూ, అపారమైన చందాను చెల్లిస్తుంటారు. వారిని చూసినచో వారు అంత పెద్ద మొత్తంలో చందాలు ఇవ్వలేరని అనిపిస్తుంది. కాని, వారు వేల డాలర్లు, వేల పౌండ్లు లేదా వేలాది యూరోలను చందాలుగా అందిస్తారు. ఈ ప్రపంచంలో, ఈ దేశాలలో నివసిస్తూ, ఇటువంటి త్యాగాలు చేయడం నిజంగా గొప్ప విషయం. పాకిస్తాన్, భారతదేశం లేదా ఆఫ్రికన్ దేశాల వంటి పేద దేశాలలో, అహ్మదీలు చాలా పరిమిత ఆధాయ వనరులను కలిగి ఉన్నారు మరియు ప్రజలు చాలా తక్కువ ఖర్చుతో జీవిస్తున్నారు,

అయినా కూడ వారు త్యాగాలు చేస్తూనే ఉన్నారు. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను కోరుకోవడానికి బహిరంగంగా మరియు రహస్యముగా ఖర్చు చేస్తారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తెల్పినట్లుగా వారు ఎల్లప్పుడు ఈ విషయంను గూర్చియే చింతిస్తూంటారు. :

" వారి ప్రియమైన అల్లాహ్ ఎలా సంతోషిస్తాడనేదియే , పగలు మరియు రాత్రి, వారి ఏకైక ఆందోళన ."

**(నిషాన్-ఎ-ఆస్మానీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 4, పేజీ. 410)**

వీరే అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందే నిజమైన విశ్వాసులు. కొందరు, ఏదైనా ఆర్థిక విజ్ఞప్తి చేసినప్పుడు లేదా తహ్రీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జదిద్ కోసం నూతన సంవత్సర ప్రకటన ప్రకటించినప్పుడు, రుణాలు తీసుకొని చందాలు చెల్లిస్తుంటారు. నిజానికి వారు అలా చేయవలసిన అవసరం లేదు. వారికి ఎటువంటి భయం ఉండదు, ఎందుకంటే వారు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తున్నందున, అతనే వారి అవసరాలను తీరుస్తాడని వారికి తెలుసు. నిజానికి, అల్లాహ్ తాలా అహ్మదీయ సమాజానికి అపారమైన త్యాగాలు చేసే వ్యక్తులను అనుగ్రహించాడు.

ఇతరుల వలే ఐదు లేదా పది రూపాయలు ఇచ్చి, ఆపై మసీదులో వంద రెట్లు ప్రకటించే వారిలా వీరు ఉండరు. ఎంతో ఆసక్తితో తమ వంతుగా త్యాగాలు చేయడానికి ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చే వారి సంఘటనలు కూడ నా దృష్టికి వచ్చాయి. ఇందులో ఆఫ్రికా, యూరప్ మరియు ఆసియాకు చెందిన దేశాల ప్రజలు కూడ ఉన్నాయి.

ముఖ్యంగా పేదలు అపారమైన త్యాగాలు చేస్తూ చందాలు చెల్లిస్తుంటారు. బయటికి వారి చందాలు నగదు పరంగా, ద్రవ్య పరంగా చిన్నవిగా అనిపించినప్పటికీ, అల్లాహ్ దృష్టిలో, వారు చాలా పెద్ద పెద్ద త్యాగాలు చేసినవారిగా పరిగణించబడుతారు.

ఇలాంటి వారిని గురించే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఇలా తెలిపారు. ఒక దిర్హామ్ వెయ్యి దిర్హములను లేదా లక్ష దిర్హామ్‌లను అధిగమిస్తుంది.

**(సునన్-నిసాయ్, కితాబ్ జకాత్.... హదీసులు 2528)**

ఆర్థిక త్యాగాలు చేయడం వలన అల్లాహ్ యొక్క ప్రసన్నతను సంపాదించడంతో పాటు, వారు అన్ని రకాల భయాల నుండి రక్షించబడుతారని మరియు వారి అవసరాలను కూడా తీర్చబడుతాయనే స్ఫూర్తి సుదూర, పేద దేశాలలో నివసించే ప్రజలలో కూడా ఉంది. ఉదాహరణకు, టాంజానియా అమీర్ సాహెబ్ గారు అబ్దుల్లా సాహిబ్ అనే నూతన అహ్మదీయుడిని గురించి ఇలా రాశారు. అతను చందాలు చెల్లించడం వల్ల రెండు ప్రయోజనాలను గమనించానని చెప్పాడు: మొదటిది, అతని జీవనోపాధి ఆ తరువాత పెరిగింది మరియు రెండవది, అతను వ్యాపారం చేసినప్పుడల్లా, అతడు ఒక దుకాణంను నిర్వహిస్తున్నాడు. కావున అతని వస్తువులన్నీ త్వరగా అమ్ముడు పోతున్నాయి. అతని దుకాణాన్ని ఖాళీ అవుతుంది. ఫలితముగా అతను కొత్త స్టాక్‌ను తెచ్చుకుంటున్నాడు. అలా అతనికి లాభాలు పెరుగుతూనే ఉన్నాయి. ఇదంతా అల్లాహ్ మార్గంలో చందాలు చెల్లించడం వలనే జరుగుతుందని అతను నమ్ముతున్నాడని చెప్పాడు.

కజకిస్తాన్‌కు చెందిన జాదా నౌఫ్ సాహిబ్ ఎల్లప్పుడూ ఎంతో ఉత్సాహంతో మరియు మక్కువతో చందాలు చెల్లించేవారు. అతను తన సైనికుడు. పదవి విరమణ పొందాడు. పెన్షన్ మాత్రమే వస్తుంది. అయినా కూడ అతను తన పెన్షన్ పొందిన వెంటనే, అతను తన చందాను కమ్యూనిటీ ప్రధాన కార్యాలయానికి వెళ్ళి చెల్లించేవారు. వారు "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నా ఆర్థిక త్యాగాలను ఎంతగానో ఆశీర్వదించాడని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నా వ్యవహారాలను కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పరిష్కరించాడు " అని వివరించారు. ఇది అతని విశ్వాసం స్థితి. మరల వారు ఒక వ్యాపార సంస్థకు ప్రధాన కార్యాలయంగా పనిచేయడానికి తాను ఒక భవనాన్ని నిర్మించడం ప్రారంభించానని గుర్తుచేసుకున్నారు. "నా దగ్గర పొదుపు చేసినా మొత్తాన్ని నేను ఇందు కోసం ఖర్చు చేశాను. డబ్బు పూర్తయ్యాయి. కాని నిర్మాణం అసంపూర్ణంగా ఉండిపోయింది. నాకు ఒక అపార్ట్‌మెంట్ ఉంది, దానిని అమ్మేసి, వచ్చిన డబ్బును నిర్మాణం కోసం ఖర్చు చేసి, అది పూర్తయ్యేలా చూస్తానని అనుకున్నాను. కానీ అపార్ట్‌మెంట్ కొనడానికి ఎవరూ దొరకలేదు. ఇది నిరాశాజనకమైన పరిస్థితి. నేను నిర్మాణం కోసం ప్రక్కన పెట్టిన చివరి నిధులు కూడా అయిపోతున్నాయి. మరల ఇలా తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం నేను ఆర్థికంగా సరిపెట్టుకునేలా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను ఎలాగైనా ఆశీర్వదించాలని నేను ప్రార్థించసాగాను. చివరికి, సర్వశక్తిమంతుడైన దేవుడు దానిని తీసుకోవడానికి సిద్ధపడిన కొనుగోలుదారుని పంపాడు. అపార్ట్‌మెంట్ విక్రయించగా నాకు లభించిన డబ్బును నేను నిర్మాణంలో పెట్టాను. ఇప్పుడు, నేను అపార్ట్‌మెంట్ అమ్మినందున, నా సందిగ్ధత ఏమిటంటే, నేను నివసించడానికి ఒక ఇల్లు కావాలి. కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అపార్ట్‌మెంట్ కొనడానికి పంపిన అదే వ్యక్తి చింతించవద్దని మరియు త్వరగా ఖాళీ చేయవలసిన అవసరం లేదని, మరియు నేను ఈ ఇంట్లో మరో సంవత్సరం పాటు ఉండవచ్చునని చెప్పాడు. " ఈ విధంగా, అల్లాహ్ నాకు ఇంటి అవసరం తీర్చాడు, నా నిర్మాణ ప్రాజెక్టు పూర్తికి కూడా దోహదపడ్డాడు. ఇదంతా చందా యొక్క శుభముల వల్లనే అని, మరియు అల్లాహ్ కొరకు త్యాగం చేసిన ఫలితమని నేను నమ్ముతున్నాను." అని తెలిపాడు.

కజకిస్తాన్‌కు చెందిన మరొక కథనం ఉంది. దానిని అక్కడి జమాఅత్‌కు చెందిన ఒక పదవి దారుడు వ్రాసాడు. బాయియోవా రోసా సాహిబా అనే జమాఅత్ మహిళా సభ్యురాలు ఉండేవారు. ఆమె తహ్రీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జాదిద్ పథకంలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. ఒక రోజు, ఆమె తహ్రీక్-ఎ-జాదిద్ మరియు వక్ఫ్-ఎ-జాదిద్‌లకు ఆర్థిక సహాయం చేసి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెకు మంచి ఉద్యోగం ప్రసాదించాలని తన కుమార్తె కోసం ప్రార్థనలు చేయమని కోరింది. ఆమె నాకు ఒక లేఖ కూడా రాసింది. ఈ వ్యక్తులకు ఖిలాఫత్‌తో చాలా బలమైన సంబంధం ఉంది. రష్యా లేదా పొరుగు రాష్ట్రాలలోని ఈ వ్యక్తుల నుండి నాకు చాలా లేఖలు వస్తున్నాయి. ఆమె తన చందాను చెల్లించిన మరుసటి రోజు తన కుమార్తెకు అద్భుతమైన ఉద్యోగం వచ్చిందని, గతంలో చాలాసార్లు ప్రయత్నించినప్పటికీ, ఫలితం లేదని ఆమె చెప్పింది. అందువల్ల, వారి విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి శుభములను అనుగ్రహించాడు. ఉద్యోగం కల్పించేవారే స్వయంగా ఫోన్ చేసి ఉద్యోగం ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని తెలిపారు. అలా ఆమెకు అద్భుతమైన ఉద్యోగం ఇచ్చారు. ఆమె మరల "ఇది నాకు ఒక అద్భుతం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎంత త్వరగా నాపై తన శుభములను కురిపించాడో చూసి నేను ఆశ్చర్యపోతున్నాను." అని తెలిపారు.

జార్జియా యూరప్‌లోని ఒక దేశం. అక్కడ వైద్య పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి ఇలా తెలిపాడు, "మా జమాత్ సమావేశం జరిగింది. తహ్రీక్-ఎ-జాదిద్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ఒక విద్యార్థిని గూర్చి జమాత్ అధ్యక్షుడు ప్రస్తావించారు. నేను జన్మతః అహ్మదీని అని నేను నాలో అనుకున్నాను, మరియు ఆ విద్యార్థి (గతంలో ప్రస్తావించబడిన) నాలుగు సంవత్సరాల క్రితం బైఅత్ చేసాడు, అయినప్పటికీ అతను తన ఆర్థిక త్యాగంలో చాలా మించిపోయాడు. నేను నా వాగ్దానమును కూడా పెంచుకోవాలి. నాకు సిగ్గుగా అనిపించింది, కాబట్టి నేను నా వాగ్దానమును పెంచుకోవాలని అనుకున్నాను. " ఆ తర్వాత ఆయన పదవి దారుల్ల సమావేశంలో, సదర్ సాహిబ్ ఆర్థిక త్యాగాన్ని నొక్కి చెబుతూ హజ్రత్ అబూ బకర్ రజి గారు త్యాగాలు ఎలా చేస్తారో ప్రస్తావించారని చెప్పారు. వారు రజి తన వద్ద ఉన్నవన్నీ అర్పించేవారు. ఆయన ఇలా అంటాడు, "ఈ ఉదాహరణ విన్న తర్వాత, నా హృదయంలో మరింత ఉత్సాహం ఏర్పడింది, మరియు నాకు సామర్థ్యం ఉన్నా లేకపోయినా నా వాగ్దానమును పెంచుకోవాలని నేను అనుకున్నాను. నేను ఈ త్యాగాన్ని అర్పిస్తాను." "నేను నా వాగ్దానమును ఎంతగానో పెంచాను, దానిని ఎలా నెరవేరుస్తానో అని నేను ఆందోళన చెందాను. ఈ కారణంగా, నేను పార్ట్‌టైమ్‌గా టాక్సీ నడపడం ప్రారంభించాను. విద్యార్థిగా ఉన్నప్పుడు, నేను టాక్సీ కూడా నడుపుతూ క్రమంగా నా వాగ్దానమును నెరవేర్చేవాడిని." అతను ఇలా అంటున్నాడు, "నేను ఈ పనిని చాలా ఆస్వాదించడం ప్రారంభించాను, ఎందుకంటే నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి మరియు ఆయన కొరకు త్యాగాలు చేయడానికి దీన్ని చేస్తున్నాను. నేను నా స్వంత కడుపు నింపుకోవడానికి దీన్ని చేయడం లేదు." అతను ఇలా అంటున్నాడు, "కొన్నిసార్లు నేను ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాననగా, నా దగ్గర పెట్రోల్ నింపుకోవడానికి తగినంత డబ్బు ఉండేవి కావు, కాబట్టి నేను దానిని నా తండ్రి నుండి అప్పుగా తీసుకొని పనికి వెళ్ళి, ఆ తర్వాత రుణాన్ని తిరిగి ఇచ్చేవాడిని. నేను నా చందాలను కూడా అందించేవాడిని మరియు ఈ విధంగా, నేను నెమ్మదిగా నా వాగ్దానంను నెరవేర్చడం ప్రారంభించాను." అతను ఇలా అంటున్నాడు, "గతంలో నేను నెరవేర్చాలని ఆశించని వాగ్దానమును చివరికి నేను నెరవేర్చాను. నా ప్రతిజ్ఞ నెరవేరడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అవకాశాలను సృష్టించాడు."

జర్మనీలోని రోడ్గా జమాత్ యొక్క సదర్ ఇలా తెలిపారు, "మాకు ఇచ్చిన లక్ష్యాన్ని మేము నెరవేర్చాము. (వారు అక్కడ మసీదు నిర్మించే పనిలో ఉన్నారు). ఖుద్దాం-ఉల్-అహ్మదీయా ఖాయిద్ గారు మేము మరిన్ని డబ్బులు సేకరించాలని అన్నారు. మరియు ఇక్కడి ప్రజలకు మరిన్ని అవకాశాలు ఉన్నాయని మరియు ఆర్థిక విరాళాలు అందించే సామర్థ్యం ఎక్కువగా ఉందని అన్నారు. అదేవిధంగా, తహ్రీక్-ఎ-జాదిద్ కోసం మా చందాల వాగ్దానంను కూడా పెంచాలి, ఎందుకంటే ఈ విషయంలో మేము మెరుగుపడగలము." ఆయన ఇలా తెలిపాడు, "2019 నుండి, మేము ఆర్థిక త్యాగంపై దృష్టి పెట్టడం ప్రారంభించాము. ఆ సమయంలో, మా చందాల మొత్తం కొన్ని వేల యూరోలు. ఇప్పుడు, అది చాలా పెరిగింది, అది లక్షల్లోకి చేరుకుంది మరియు ప్రజలు సంతోషంగా ఈ త్యాగాలను అందిస్తున్నారు. కొంతమంది జీవిత భక్తులు జమాత్‌కు ఆర్థిక త్యాగంగా ఒక నెల విలువైన భత్యాన్ని విరాళంగా ఇస్తామని ప్రకటించినప్పుడు చాలా మంది ఈ పథకానికి ఆకర్షితులయ్యారు." ఒక సభ్యుడు ఇలా తెలిపాడు, "నేను దీని గురించి ఆలోచించినప్పుడు, ఒక జీవిత భక్తుడు తన నెలవారీ ఆదాయాన్ని ఇస్తున్నాడని నేను సిగ్గుపడ్డాను, నేను చాలా ఎక్కువ డబ్బు సంపాదిస్తున్నాను, కాబట్టి నేను ఎందుకు అంత పెద్ద త్యాగం చేయలేను?" అతను ఇలా అంటాడు, "ఆ తర్వాత, నేను పెద్ద మొత్తంలో డబ్బును స్వీకరించి జమాత్‌కు ఆర్థిక సహకారంగా ఇచ్చాను. మరుసటి సంవత్సరం, నేను నా ప్రతిజ్ఞను పెంచి సమర్పించాను. వాస్తవానికి, నేను దానిని రెట్టింపు చేసాను లేదా బహుశా దానికంటే ఎక్కువ ప్రతిజ్ఞ చేసాను." అతను ఇంకా ఇలా అంటాడు, "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కరుణ వలన నాకు చాలా కంట్రాక్టులు లభించాయి. మరియు వేల యూరోలను దాదాపు 40,000 లేదా 50,000 యూరోలు చందాగా చెల్లించు భాగ్యాన్ని పొందాను. అతను ఆధ్యాత్మిక మేల్కొలుపును కలిగి ఉన్నాడు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు త్యాగాలు చేయాలనే ఆసక్తిని పెంచుకున్నాడు కాబట్టి ఇది మరొక ప్రభావాన్ని చూపింది. అతను తన వ్యక్తిగత ఖర్చులను బాగా తగ్గించుకున్నాడు, సాధారణ దుస్తులతో సంతృప్తి చెందాడు మరియు చాలా సరళమైన జీవితాన్ని గడపడం ప్రారంభించాడు. ఆర్థిక త్యాగాలలో పాల్గొనేటప్పుడు అతను దానికంటే ఎక్కువ చెల్లించేవారు.

ఆర్థిక కార్యదర్శి ఇలా తెలిపారు. "అతని బాహ్య రూపం అతను చేస్తున్న లెక్కలేనన్ని త్యాగాలను ప్రతిబింబించకపోవడం చూసి మేము ఆశ్చర్యపోతాము." ఈ కథనం నాకు కొంతకాలం క్రితం జరిగిన ఒక సంఘటనను గుర్తు చేస్తుంది. కరాచీలో మా స్నేహితుడు షేక్ మజీద్ సాహిబ్ అనే వృద్ధ పెద్దమనిషి ఉండేవారు. అతను అనేక ఆర్థిక త్యాగాలు చేసేవారు. తన ఇంటి ఖర్చుల కోసం కొంత డబ్బును పక్కన పెట్టిన తర్వాత, వివిధ ఆర్థిక పథకాలకు చందా ఇవ్వడంలో అతను తన వంతు కృషి చేసేవాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు కాలంలో, ఈ పెద్దమనిషి పవిత్ర ఖురాన్ ప్రచురణకు మరియు అనేక ఇతర పథకాలకు ఎంతో దోహదపడేవారు. అతను తరచుగా "నేను ఏ పని చేసినా, అది జమాత్ కోసమే" అని అనేవారు. అందువల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి వ్యక్తులను, జమాఅత్‌లో పుట్టించాడు. పుట్టిస్తూనే ఉన్నాడు. వారు సంపదను కూడబెట్టుకోవడానికి కాకుండా జమాఅత్ అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే సంపాదించే వారు.

ఖాదియాన్‌కు చెందిన వకీలుల్ మాల్ గారు ఇలా వ్రాసారు. కేరళకు చెందిన ఒక సభ్యుడు ఇలా తెలిపాడు. నేను చాలా కష్ట సమయాలను ఎదుర్కొన్నాను. నాకు ఏ పని దొరకలేదు. చివరికి, ఉద్యోగం లేకపోయినా, కనీసం దర్జీగా అయినా పని చేయగలనని నేను నాలో అనుకున్నాను. రోడ్డు పక్కన ఒక టేబుల్ వేసి పని చేయడం ప్రారంభించాను. నేను కూడా క్రమం తప్పకుండా చందా ఇవ్వడం ప్రారంభించాను." క్రమం తప్పకుండా లెక్క చూసుకోని చందా చెల్లించేవారు. అతను ఎంత ఆదాయం సంపాదించినా, అందులో అల్లాహ్ దయతో సంవృద్ధి కలిగేది. మరల అతను "ఇప్పుడు నేను పెద్ద మొత్తంలో చందాలను చెల్లిస్తున్నాను. రెండు లేదా మూడు సంవత్సరాలలో నా వ్యాపారం కూడా విస్తరించింది" అని తెలిపాడు. ఆర్థిక మాంద్య పరిస్థితుల కారణంగా ఇతరుల వ్యాపారాలు ప్రభావితమవగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిరంతరం అతని పనిని శుభప్రదం చేశాడు. ఏ మాత్రం ప్రభావితం కాకుండా చూశాడు.

చందాల శుభములు ఇవి. కొంతమంది ఇలా అంటారు, "ఫలాన వారు కష్టపడి పనిచేస్తారు మరియు అల్లాహ్ వారి ప్రయత్నాలను ఆశీర్వదిస్తాడు, మేము కూడా కష్టపడి పనిచేస్తాము కానీ ఆ స్థాయి ఆశీర్వాదాన్ని చూడడం లేదు." అయితే, ఒకరి ఉద్దేశ్యం స్వచ్ఛంగా ఉంటే, అప్పుడు సర్వశక్తిమంతుడైన దేవుని ఆశీర్వాదాలు పెరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఒక అహ్మదీ అనుభవించే ప్రయోజనం ఇదే – సర్వశక్తిమంతుడైన దేవుడు వారి త్యాగాలను వారి ప్రార్థనలతో పాటు అంగీకరిస్తాడు. ఆపై ఈ త్యాగాల ఆశీర్వాదాలు విస్తరిస్తాయి. ఆ విధంగా, ఈ ప్రజలు ఈ విధంగా త్యాగం చేస్తారు. "అల్లాహ్ మార్గంలో నేను చేసిన త్యాగం – నేను క్రమం తప్పకుండా చేసే చందాలు – నా వ్యాపారం ఆశీర్వదించబడటానికి దారితీశాయి . ఈ రోజుల్లో ఆర్థిక మాంధ్యం కారణంగా ఇతరుల ఆర్థిక పరిస్థితులు క్షీణిస్తున్నాయి, కానీ నేను ఆ ఆశీర్వాదాలను పొందుతూనే ఉన్నాను" అని ఆయన గుర్తుచేసుకుంటున్నారు. ఇప్పుడు ఆయనకు అనేక పెద్ద దుకాణాలు ఉన్నాయి. ఒకప్పుడు ఫుట్‌పాత్ పక్కన ఒక చిన్న స్టాల్ తప్ప మరేమీ ఉండేది కాదు, ఇప్పుడు ఆయన షోరూమ్‌తో పాటు బహుళ పెద్ద దుకాణాలను నిర్వహిస్తున్నాడు. ఇప్పుడు ఆయన ఆర్థిక విరాళాలు లక్షల్లో ఉన్నాయి. ఈ సంవత్సరం కూడా ఆయన మిలియన్ రూపాయలను చందాగా ఇచ్చారు.

బంగ్లాదేశ్ నుండి ఒక మహిళ ఇలా వ్రాసింది, "నేను వకీఫా-ఎ-నౌను. నేను క్రమం తప్పకుండా చందాలను చెల్లిస్తుంటాను. మరియు శుక్రవారం ప్రసంగాన్ని కూడా క్రమం తప్పకుండా వింటాను. సర్వశక్తిమంతుడైన దేవుడు నన్ను విశ్వాసంతో ఆశీర్వదించాడు మరియు నేను పొందే స్టైఫండ్ నుండి నేను చందాను ఇస్తాను. సర్వశక్తిమంతుడైన దేవుడు ఇందులో చాలా శుభములను కల్పించాడు, అది నా ఊహకు మించి నిరూపించబడింది."

అదేవిధంగా, సిరియాకు చెందిన అలీ సాహిబ్ అనే వ్యక్తి ఇలా వ్రాశాడు, "నేను నూతన అహ్మదీయుడిని. నేను తహిరీక్-ఎ-జాదిద్ కోసం నా మొదటి ప్రతిజ్ఞ చేసినప్పుడు, అది నా ఆదాయం కంటే ఎక్కువ, కానీ రంజాన్ నెలకు ముందు ఈ ప్రతిజ్ఞను నెరవేర్చాలని నా హృదయంలో నిర్ణయించుకున్నాను." అతనికి ఒక సాధారణ ఉద్యోగం ఉంది కాని అది పర్మినెంట్‌ది కాదు. అతను కార్టూన్లకు వాయిస్ ఓవర్ డబ్బింగ్ చేస్తున్నాడు. ఆ వ్యక్తి ఇలా వివరిస్తున్నాడు, "నేను ఈ వాగ్దానాన్ని ఎలా నెరవేర్చబోతున్నానో అని నేను ఆందోళన చెందాను." ఏదేమైనా, ఈ ఆందోళనను దృష్టిలో ఉంచుకుని, ఒక రోజు తన మేనేజర్ వద్దకు వెళ్లి అతన్ని పలకరించానని అతను వివరించాడు. ఆ సమయంలో ఫోన్‌లో ఉన్న మేనేజర్ తాను మరొకరితో మాట్లాడుతున్నానని చేతితో సూచించాడు మరియు తరువాత తిరిగి వస్తానని సంజ్ఞ చేశాడు. "కాబట్టి నేను కెఫెటేరియాలో కూర్చోవడానికి వెళ్ళాను. అక్కడ, కంపెనీ ఫైనాన్స్ ఆఫీసర్ నా దగ్గరకు వచ్చి తనతో నడవమని చెప్పాడు. మేనేజర్ నాకు కొంత డబ్బు ఇవ్వమని ఆదేశించాడని అతను నాకు చెప్పాడు. నా జీతం చెక్కు కోసం స్టేట్‌మెంట్ కూడా సిద్ధం కాలేదు, మరియు మేనేజర్ స్వయంగా నా సేవలను అంచనా వేసి ఈ మొత్తాన్ని ఇచ్చాడు. మరియు ఆ మొత్తం నా తహిరీక్-ఎ-జాదిద్ చందాను చెల్లించడానికి నాకు సరిపోతుంది. దీని గురించి ఎవరికీ చెప్పవద్దని – ఇది నీకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని కూడా అతను నాకు చెప్పాడు ." సర్వశక్తిమంతుడైన దేవుడు తన కృప ద్వారా ప్రజలకు ఈ విధంగా సహాయం చేస్తాడు.

కాల్గరీలో ఒక మహిళా విద్యార్థి ఉంది, ఆమె తన విశ్వాసాన్ని బలోపేతం చేసుకునే కథను ఈ క్రింది విధంగా వివరించింది: చదువుతున్నప్పుడు ఉద్యోగం దొరకడం చాలా కష్టమని అందరూ తనను హెచ్చరించారని ఆమె గుర్తుచేసుకుంది. "నేను చాలా ప్రార్థించాను మరియు తహిరీక్-ఎ-జాదిద్‌కు 1000 లేదా అంతకంటే ఎక్కువ కెనడియన్ డాలర్ల వాగ్దానం చేసిన "సఫ్-ఎ-అవ్వల్"లో ఉన్నవారిలో నా పేరును రాశాను." "నేను చేసిన ఆర్థిక సహాయం వల్ల, సర్వశక్తిమంతుడైన దేవుడు నన్ను ఎంతగానో ఆశీర్వదించాడని, మూడు రోజుల్లోనే నాకు ఉద్యోగం దొరికిందని, నా సెమిస్టర్ వృథా కాకుండా కాపాడిందని ఆమె వివరిస్తుంది. నా ప్రతిజ్ఞను నెరవేర్చడానికి అవసరమైన మొత్తం కూడా నాకు లభించింది." దీనితో ప్రజలు ఆశ్చర్యపోయారు.

ఆఫ్రికాలోని కొన్ని అభివృద్ధి చెందని దేశాల నుండి కూడా చందా దారులు ఉన్నారు. గనీకనాకరీ మిషనరీ-ఇన్-ఛార్జ్ ఇలా వ్రాస్తున్నారు: అక్కడ ఉన్న ప్రాంతంలో ఒక గ్రామ స్థానిక అధ్యక్షుడు అబ్దుల్లా కమారా సాహిబ్ ఇలా వ్రాస్తున్నారు: "నేను అహ్మదీయుడిగా మారిన వెంటనే క్రమం తప్పకుండా ఆర్థిక త్యాగాలు చేయడం ప్రారంభించాను. ఈ సంవత్సరం నేను చేసిన ప్రతిజ్ఞలు 40,000 ఫ్రాంక్‌లు తక్కువగా ఉన్నాయి. స్థానిక ముఅల్లిమ్ దాని కోసం విజ్ఞప్తి చేసిన తర్వాత, బయలు దేరబోతున్నప్పుడు, నేను ఈ చందాతో ఎలా వెనుకబడి ఉన్నానో ఆయన ప్రస్తావించారు. దీనిపై నాకు చాలా ఇబ్బందిగా అనిపించింది. కాబట్టి నేను ఇంటికి వచ్చాను మరియు నా ఖర్చుల కోసం ఉపయోగించాలనుకున్న మొత్తాన్ని నేను దేవుని మార్గంలో ఖర్చు చేశాను. మరుసటి రోజే సర్వశక్తిమంతుడైన దేవుడు ఆ

మొత్తాన్ని నాకు తిరిగి ఇచ్చాడు, ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి, కొంతకాలం క్రితం నేను అతని కోసం పనిచేశానని, మరియు అతను నాకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండానే వెళ్ళిపోయాడని, దానికి అతను చాలా బాధపడ్డాడని మరియు క్షమాపణ చెప్పాడు. అప్పుడు అతను నీకు ఏమి కావాలి ?అని నన్నుఅడిగాడు"ఆ సమయంలో మీరు నాకు ఇవ్వవల్సిన డబ్బులు ఇవ్వలేదు. ఇంతకాలం గడిచిన తర్వాత, ఇప్పుడు అడుగుతున్నారు. కావున నా పరిస్థితి ఏమిటంటే, నేను ఒక మోటార్ సైకిల్ కొనాలని అనుకుంటున్నాను మరియు నేను ఒక ఇల్లు కూడా నిర్మిస్తున్నాను. నాకు ఈ వస్తువులకు ఆ మొత్తం అవసరం అని చెప్పాను. అతను వెంటనే నాకు ఇవ్వాల్సిన దానికంటే చాలా ఎక్కువ పంపించాడు. అందుకే సర్వశక్తిమంతుడైన దేవుడు నాకు ఈ విధంగా తిరిగి చెల్లించాడు మరియు ఇది నా చందాల ఫలితమని నేను నమ్ముతున్నాను" అని అతను చెప్పాడు.

సెంట్రల్ ఆఫ్రికా రిపబ్లిక్‌కు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: ఈసా సాహిబ్ అనే వ్యక్తి ఇలా వ్రాశాడు: "నా జీవితంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఇంట్లో కూడా పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. నేను జమాత్ నుండి రుణం తీసుకోవాలని ఆలోచిస్తున్నాను. ఒక రోజు తహిరీక్-ఎ-జాదిద్ పథకం గురించి మరియు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడం గురించి ఒక ప్రసంగం విన్నాను, దేవుని మార్గంలో ఒక పైసా (లేదా అంతకంటే తక్కువ) ఇచ్చినా, సర్వశక్తిమంతుడైన దేవుడు దానిని అతనికి 10 రెట్లు తిరిగి ఇస్తాడు." అని విన్నానఋ. "దీన్ని నేనే పరీక్షించుకుందాం అని నేను నాలో అనుకున్నాను. ఆ రోజే నేను ఈ పథకానికి చందా ఇవ్వడం ప్రారంభించాను. దేవుడు కోరుకున్నట్లుగా, వజ్ర పరిశ్రమలో పనిచేసే టర్కీకి చెందిన ఒక వ్యాపారవేత్త నన్ను తన కంపెనీలో నియమించుకున్నాడు మరియు నా పరిస్థితి రోజురోజుకూ మెరుగుపడటం ప్రారంభించింది. ఇప్పుడు, దేవుని దయతో, నేను నా స్వంత ఇంటిని నిర్మించుకున్నాను మరియు కొత్త మోటార్ సైకిల్‌ను కూడా కొనుగోలు చేసాను. ఇంతకు ముందు, నా పాత మోటార్‌సైకిల్‌ను రిపేరు చేసుకోవడానికి కూడ నా దగ్గర డబ్బులు ఉండేవి కావు.

పేద దేశాలలోని ప్రజలు మాత్రమే అలాంటి ఆశీర్వాదాలను చూడడం లేదు. నిజమైన విశ్వాసం ఉన్నవారు వారు ఎక్కడ ఉన్నా ఈ ఆశీర్వాదాలను చూస్తున్నారు. స్వచ్ఛమైన ఉద్దేశ్యంతో, సర్వశక్తిమంతుడైన దేవుని కొరకు త్యాగాలు చేయాలనుకునే వారు ఇలాంటి త్యాగాలు చేస్తారు మరియు తరువాత ప్రతిఫలాలను పొందుతున్నారు. అటువంటి వ్యక్తులు ధనిక లేదా పేద దేశాలలో నివసిస్తున్నారా అనే దానితో సంబంధం లేకుండా వారి విశ్వాసానికి మరింత బలాన్ని ఇచ్చే మార్గాలను సర్వశక్తిమంతుడైన దేవుడు అందిస్తున్నాడు. ఆయన వారి విశ్వాసం యొక్క బలాన్ని బలపరుస్తాడు.

అమెరికాలోని తహ్రిక్-ఎ-జాదిద్ ఒక కార్యదర్శి ఇలా వ్రాసాడు. డల్లాస్ జమాఅత్‌కు చెందిన ఒక కళాశాల విద్యార్థి ఉన్నాడు. అతడు భోజన డబ్బును తన తల్లి దండ్రుల నుండి తీసుకునేవాడు. ఆ యువకుడు ఇలా అనుకున్నాడు, "అల్లాహ్ నాకు గొప్ప అనుగ్రహం ఇచ్చాడు, నేను ప్రతిరోజూ బయట తినగలను. ఈ డబ్బును మంచి ప్రయోజనం కోసం ఉపయోగించాలి. ఆలోచించిన తర్వాత, నేను తహిరీక్-ఎ-జాదిద్‌లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాను." అతను ఆ డబ్బును తహిరీక్-ఎ-జాదిద్‌కు విరాళంగా ఇచ్చాడు మరియు బదులుగా ప్రాథమిక తృణధాన్యాలను భోజనంగా తీసుకోసాగాడు. అతను ఇలా అంటాడు, "అల్లాహ్ దయవల్ల, నా పరీక్ష ఫలితాలు గణనీయంగా మెరుగుపడ్డాయి, నేను జీవితంలో శాంతిని పొందాను మరియు నేను తక్కువ తినడం ప్రారంభించినప్పటి నుండి, నేను సహజమైన ప్రశాంతతను అనుభవిస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎవరికైనా విశ్వాసాన్ని పెంచాలని కోరుకున్నప్పుడు, అతను అలా చేస్తాడని నేను నమ్ముతాను మరియు అల్లాహ్ కొరకు త్యాగం వైపు నా దృష్టిని మరల్చడం జీవితంలోని ఉత్తమ నిర్ణయంగా నేను భావిస్తున్నాను ."

అప్పుడు, బెల్జియం నుండి ఒకరు వారి త్యాగం గురించి రాశారు. ఒక మహిళ ఇలా రాసింది, "నేను ఉద్యోగం కోసం వెతుకుతున్నాను మరియు వివిధ ప్రదేశాలకు దరఖాస్తులు సమర్పించాను. అనుభవం లేకపోవడం వల్ల నా దరఖాస్తులు నిరంతరం తిరస్కరించబడ్డాయి. (ఆమెకు ఇలా చెప్పబడింది). తహిరీక్-ఎ-జాదిద్ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున, నేను నా ప్రతిజ్ఞను నెరవేర్చినప్పటికీ, బహుశా నేను అల్లాహ్ కొరకు అదనపు త్యాగం చేస్తే, అతను తన కృపను చూపించి, నా కష్టాలను అధిగమించడానికి నాకు సహాయం చేయగలడని నేను అనుకున్నాను". ఆమె ఇలా చెబుతోంది, "నేను నా విరాళాన్ని పెంచాను మరియు అదనపు మొత్తాన్ని ఇచ్చాను. కొన్ని రోజుల్లోనే, నాకు రెండు ప్రదేశాల నుండి ఉద్యోగ ఆఫర్లు వచ్చాయి మరియు నేను కోరుకున్న ప్రాంతంలో వచ్చింది, అది కూడా నా ఇంటి నుండి కొన్ని నిమిషాల దూరంలో ఉంది." ఇది తనకు దైవిక సంకేతం అని ఆమె చెప్పింది. ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వ్యక్తపరిచే లెక్కలేనన్ని సంఘటనలు ఉన్నాయి మరియు ఇతరులు ఈ అనుభవాల గురించి తెలుసుకున్నప్పుడు, అది వారిలో కూడా త్యాగ స్ఫూర్తిని ప్రేరేపిస్తుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం, రహస్యంగా తమ త్యాగాలు చేసే కొంతమంది వ్యక్తులు కూడా ఉన్నారు. తమ త్యాగాల గురించి ఎవరికీ తెలియకూడదని వారు పట్టుబడుతున్నారు. నిజానికి, ఒక చోట, ఒక ఆర్థిక కార్యదర్శి లేదా మిషనరీ ఇలా రాశారు, "నేను మిషన్ హౌస్ వెలుపల ఉన్న లెటర్‌బాక్స్ తెరిచినప్పుడు, 'తహిరీక్-ఎ-జాదిద్ చందా' అని వ్రాసిన వెయ్యి యూరోలు ఉన్న కవరు కనిపించింది, దానిలో పేరు లేదా చిరునామా లేదు."

వేలాది రూపాయలు త్యాగం చేసిన ఒక వ్యక్తి గురించి ఆర్థిక కార్యదర్శి కూడా రాశారు మరియు వారి పేరును బహిర్గతం చేయవద్దని అభ్యర్థించారు. నేను ఇచ్చిన విషయం మీకు తెలుసు, అంతే చాలు అనేవారు. ఫలాన వారు ఇంత చందా చెల్లించారని ఎక్కడ కూడ ప్రకటన చేయకూడదని పట్టుబట్టారు. ఇలాంటి వారిని కూడ అల్లాహ్ తాలా జమాఅత్‌కు అనుగ్రహిస్తున్నాడు. వారు త్యాగాలు చేయడమే కాకుండా త్యాగాలలో ముందుకు వెళ్ళుచున్నారు. జర్మనీలో, కొంతమంది తమను తాము ఎప్పుడూ బహిర్గతం చేయకుండా, ఎల్లప్పుడూ తమ పేర్లను దాచి ఉంచడానికి ప్రయత్నిస్తూ, యాభై వేల, యాభై వేల యూరోల త్యాగాలు చేసేవారు కూడ ఉన్నారు. అలాంటి వ్యక్తులు ఆఫ్రికా, యూరప్ మరియు అమెరికాలో ఉన్నారు.

ఇది అల్లాహ్ యొక్క దయ, నేను చెప్పినట్లుగా, ఈ భౌతిక ప్రపంచంలో ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత కోరికలను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తుండగా, త్యాగాలు చేయడంలో ఒకరితో ఒకరు పోటీపడే స్ఫూర్తి ఉన్నటు వంటి వ్యక్తులను అల్లాహ్ జమాత్‌కు అనుగ్రహిస్తున్నాడు.

తహిరీక్-ఎ-జాదిద్ ప్రారంభించేటప్పుడు హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారు నేను తెల్పినట్లుగా ఇలా తెలిపారు. "సరళమైన జీవనశైలిని స్వీకరించండి". ప్రపంచం ఆడంబరం వైపు మొగ్గు చూపుతున్న ఈ కాలంలో ప్రజలు గుర్తింపు మరియు శ్రద్ధను కోరుకుంటున్న తరుణంలో, సరళమైన జీవితాలను గడుపుతున్న మరియు వివేకంతో త్యాగాలు చేస్తున్న వ్యక్తుల ఉదాహరణలు చాలా ఉన్నాయి. నేను వీటిలో కొన్నింటిని ప్రస్తావించాను. ఇలాంటి లెక్కలేనన్ని ఉదాహరణలు మన ముందుకు వస్తున్నాయి.

మనకు తెలిసినట్లుగా, నేడు తహిరీక్-ఎ-జాదిద్ నూతన సంవత్సరం ప్రకటన. నేను ఈరోజే ప్రకటన చేస్తాను. సాధారణంగా, ప్రకటన నవంబర్ నెలలో మొదటి వారంలో చేయబడుతుంది, కానీ నెలలో మొదటి రోజు గత శుక్రవారం కాబట్టి, నేను దానిని ఈ రెండవ శుక్రవారం ప్రకటిస్తున్నాను. ఈ కారణంగా త్యాగాలు చేసిన వారి గురించి నేను ప్రస్తావించాను. అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఈ రోజు ప్రపంచంలో అహ్మదీయ జమాత్ మాత్రమే ఈ క్రింది సూక్తికి **యున్ఫిఖూన అమ్‌వాలహుం బిల్లైలీ వన్నహారి** కి నిజమైన ఉదాహరణగా నిలుస్తుంది. తమ సంపదను ఆచరణాత్మకంగా, వారు పగలు మరియు రాత్రి త్యాగాలు చేస్తున్నారు మరియు నేను చెప్పినట్లుగా, ఈ త్యాగాల శ్రేణి రోజుకు ఇరవై నాలుగు గంటలు కొనసాగుతుంది.

అహ్మదీయ జమాత్ ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో విస్తరించి ఉంది. నేడు, అహ్మదీయ జమాత్ 220 దేశాలలో స్థాపించబడింది మరియు ప్రతిచోటా త్యాగాలు చేసేవారి ఉదాహరణలను మనం చూస్తున్నాము.

ఈ సమయంలో, నేను ఈ ఉపన్యాసం ఇస్తున్నప్పుడు, కొన్ని ప్రదేశాలలో రాత్రి మరియు మరికొన్ని ప్రదేశాలలో పగటిపూట, కానీ అందరూ ఈ ఉపన్యాసం వింటున్నారు మరియు అహ్మదీయ సమాజం సమఖ్య సమాజం యొక్క దృశ్యాన్ని ప్రదర్శిస్తోంది. ఈ ప్రత్యేకతయే అహ్మదీయ జమాత్‌ను ఇతరుల నుండి వేరు చేస్తుంది. ఈ త్యాగం మరియు అల్లాహ్ యొక్క సంతృప్తిని సంపాదించాలనే ఈ కోరిక సమాజం యొక్క పురోగతిని ముందుకు నడిపిస్తుంది మరియు ఈ స్థితి సమాజంలోని సభ్యులలో ఉన్నంత వరకు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ జమాత్‌పై తన అనుగ్రహాలను ప్రసాదిస్తూనే ఉంటాడు, ఇన్షా-అల్లాహ్.

నేను అందించిన ఉదాహరణలు చాలా వరకు నూతన అహ్మదీయులకు లేదా యువతకు చెందినవి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నేటికీ ప్రజలలో ఈ

స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ యుగం మార్గదర్శకత్వాన్ని వ్యాప్తి చేసే, తన లక్ష్యాన్ని పూర్తి చేసే మరియు ప్రపంచంలో ఇస్లామిక్ బోధనలను వ్యాప్తి చేసే యుగం అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం తన సమాజంకు మసీహ్ ముహమ్మదీ రాక గురించి మనకు తెలియజేశారు. ఈ విధంగా, మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకువచ్చిన బోధనలు మరియు మార్గదర్శకత్వం యొక్క వ్యాప్తిని పూర్తి చేయడానికి అల్లాహ్ తాలా నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఈ జమాఅత్‌ను స్థాపించాడు.

కాబట్టి, అల్లాహ్ యొక్క సంతృప్తిని సంపాదించడానికి మనం ఇలా చేస్తూనే ఉంటే, ఆయన మన అవసరాలను తీరుస్తూనే ఉంటాడు. మనం ఎటువంటి భయం లేదా దుఃఖం లేకుండా మన జీవితాలను గడుపుతాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనల్ని ప్రతి భయం నుండి కాపాడుతాడు. ప్రతి దుఃఖాన్ని తొలగిస్తాడు, మన కష్టాలను తొలగిస్తాడు మరియు మన అవసరాలను తీరుస్తాడు. ప్రతి అహ్మదీ ఇందుకోసం ప్రయత్నించాలి – అల్లాహ్ యొక్క ప్రసన్నతను మనం పొందాలి. ఈ విషయాన్ని అర్థం చేసుకున్న వారిపై అల్లాహ్ తన శుభములను కురిపించిన అహ్మదీల ఉదాహరణలను నేను పేర్కొన్నాను.

ఈ త్యాగాలు చేసేవారు ఇస్లాంను వ్యాప్తి చేయడానికి జరుగుతున్న పని యొక్క శుభముల నుండి ప్రయోజనం పొందుతున్నారు. ప్రజలు అహ్మదీయత్‌ను అంగీకరించే చోట, లేదా జమాత్ సాహిత్యం, బోధన లేదా జామియాల కోసం డబ్బు ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ సహాయకులకు ఈ ఖర్చుల ప్రతిఫలం కూడ లభిస్తుంది. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిపై తన అనుగ్రహాలను ప్రసాదిస్తూనే ఉంటాడు.

తహ్రీక్-ఎ-జాదిద్ కోసం నేను ఇప్పుడు కొన్ని వాస్తవాలు మరియు గణాంకాలను ప్రస్తావించుతాను. ఇవి సాధారణంగా ప్రతి సంవత్సరం ప్రస్తావించబడతాయి, ఇది దాని ఫలితాలపై అంతర్దృష్టిని ఇస్తుంది. చివరిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను ప్రస్తావించుతాను.

అల్లాహ్ దయతో తహీరీక్-ఎ-జాదిద్ యొక్క 90వ సంవత్సరం ముగిసింది మరియు మనము 91వ సంవత్సరంలోకి ప్రవేశించాము. తహీరీక్-ఎ-జాదిద్ సంవత్సరాల విషయానికొస్తే, దఫ్తార్ అవ్వల్ కు 91వ సంవత్సరం ప్రారంభమవుతుంది , దఫ్తార్ దువ్వమ్‌కు 81వ సంవత్సరం, దఫ్తార్ సువ్వమ్‌కు 60వ సంవత్సరం, దఫ్తార్ చహరమ్‌కు 40వ సంవత్సరం, దఫ్తార్ పంజమ్‌కు 21వ సంవత్సరం అని కొంత స్పష్టత ఉండాలి. ప్రతి 19 సంవత్సరాలకు ఒక కొత్త దఫ్తార్ ప్రారంభించబడుతుంది. మరియు దఫ్తార్ షషమ్ రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది. ఇప్పుడు తహ్రీక్-ఎ-జాదిద్‌లో పాల్గొనే నిజాయితీపరులైన వ్యక్తులందరూ దఫ్తార్ షషమ్‌లో చేర్చబడతారు మరియు గత సంవత్సరం నుండి పాల్గొన్న వారు కూడా చేర్చబడతారు.

అల్లాహ్ దయవల్ల జమాత్ సభ్యులకు మొత్తం17.98 మిలియన్ల త్యాగం చేసే అవకాశం లభించింది. ఇది గత సంవత్సరం కంటే 7 లక్షల 89,000 పెరుగుదల.

ఈ సంవత్సరం, జర్మన్ జమాత్ మొదటి స్థానాన్ని పొందింది. తహీరీక్-ఎ-జాదిద్ విరాళాల పెరుగుదల కారణంగా, ఇతర చందాలు ప్రభావితమవుతాయని అమీర్ సాహిబ్ జర్మనీ నిరంతరం ఆందోళన చెందేవారు. వారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై నమ్మకం ఉండాలి. తహీరీక్-ఎ-జాదిద్ వైపు త్యాగం చేయడం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇతర చందాలలో శుభములను కల్పించుతాడు. ఇన్షా-అల్లాహ్.

అల్లాహ్ జర్మనీ జమాత్‌ను నిజాయితీ మరియు విధేయతతో పెంచుగాక. కరెన్సీలలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, మొత్తం మీద జమాత్‌లు వారి త్యాగాలలో ముందడుగు వేశాయి. కెనడా మరియు అమెరికాలు ఎల్లప్పుడూ "మంచి పనులలో ఒకరితో ఒకరు పోటీ పడండి" అనే స్ఫూర్తితో పోటీ పడుతున్నాయి. గత సంవత్సరం, కెనడా అసాధారణ త్యాగాలు చేసి మూడవ స్థానాన్ని పొందింది. ఈ సంవత్సరం, అమెరికా 3వ స్థానాన్ని పొందింది. బ్రిటన్ 2వ స్థానాన్ని పొందింది. రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉన్నప్పటికీ. కెనడా కొంచెం ఎక్కువ కృషి చేస్తే వారు మళ్ళీ వాటిని అధిగమించగలరు. అయినప్పటికీ, మొత్తం సేకరణ పరంగా జర్మనీ మొదటి స్థానాన్ని దక్కించుకుంది, తరువాత బ్రిటన్ రెండవ స్థానాన్ని, అమెరికా మూడవ స్థానాన్ని, కెనడా నాలుగవ స్థానాన్ని, మధ్యప్రాచ్యంకు చెందిన ఒక జమాత్ 5వ స్థానాన్ని, భారతదేశం 6వ స్థానాన్ని, ఆస్ట్రేలియా 7వ స్థానాన్ని, ఇండోనేషియా, 8వ స్థానాన్ని, మధ్యప్రాచ్యంకు చెందిన ఒక జమాఅత్ 9వ స్థానాన్ని మరియు ఘనా నుండి ఒక జమాత్ 10వ స్థానాన్ని పొందాయి.

అల్లాహ్ దయవల్ల, తలసరి సేకరణలలో గొప్ప పెరుగుదల ఉంది. తలసరి సహకారం పరంగా, యు.ఎస్.ఏ 1వ స్థానంలో, స్విట్జర్లాండ్ 2వ స్థానంలో, యు.కే 3వ స్థానంలో, కెనడా 4వ స్థానంలో మరియు ఆస్ట్రేలియా 5వ స్థానంలో ఉన్నాయి. పూర్తి స్థాయిలో ప్రయత్నించిన మరికొన్ని దేశాలు కూడ ప్రస్తావించబడుటకు అర్హతను కల్గియున్నాయి. అవి బంగ్లాదేశ్, నైజీరియా, హాలండ్, ఆస్ట్రియా, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మరియు ఐర్లాండ్‌లోని జమాత్‌లు మరియు మధ్యప్రాచ్యంలోని జమాత్‌లు ఉన్నాయి.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి మరియు రాజకీయంగా మరియు జమాత్‌కు ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ – వాస్తవానికి కొంతమంది అహ్మదీలను గత ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని మరియు సహాయం చేస్తున్నారనే ఆరోపణలపై అరెస్టు చేస్తున్నారు, ఇది వాస్తవం కాకపోయినా, ప్రత్యర్థులు అహ్మదీల ఇళ్లను కూడా తగలబెట్టారు మరియు కొంతమంది అహ్మదీల ఇళ్ళు ఒక సంవత్సరంలో రెండవసారి తగలబెట్ట బడ్డాయి, వారిని కూడా కొట్టారు – కానీ వారు వారి విశ్వాసంలో పటిష్టముగా ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి పరిస్థితులను మెరుగుపరుచుగాకా!. మరియు వారి విశ్వాసం మరియు నిజాయితీని పెంచును గాకా!. బంగ్లాదేశ్ కోసం కూడా ప్రార్థించండి.

మొత్తం సేకరణలో ఆఫ్రికాలోని దేశాలకు గుర్తించదగిన స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఘనా 1వ స్థానంలో ఉంది, తరువాత మారిషస్, తరువాత బుర్కినా ఫాసో, నైజీరియా, టాంజానియా, బెనిన్, గాంబియా, లైబీరియా, సేరలేవనా లియోన్ మరియు యుగాండా లుఉన్నాయి. ఇవి మొదటి 10 జమాత్‌లు. మొత్తం పాల్గొనేవారి సంఖ్య 16,81,000. ఇంకా అందని నివేదికలు చాలా ఉన్నాయి. బుర్కినా ఫాసోలోని కొన్ని ప్రాంతాల నుండి నివేదికలు అక్కడి క్షీణిస్తున్న పరిస్థితుల కారణంగా అందలేదు. కమ్యూనికేషన్‌లను ఏర్పాటు చేయడం సాధ్యం కాలేదు. ఇదిలావుండగా, గత ఏడాదితో పోలిస్తే త్యాగం చేసిన వారి సంఖ్య 50,000 లకు పెరిగింది. ఈ విషయంలో రాణించిన వారు: నైజీరియా, కాంగో బ్రజ్జావిల్లే, నైజర్, ది గాంబియా, కాంగో కిన్షాసా, కామెరూన్, గనీకొనాక్రి, గిని బిస్సావు, యుగాండా మరియు సెరలేవన్.

జర్మనీలోని మొదటి పది జమాత్‌లు: రోడ్‌గౌ, రోడర్‌మార్క్, ఓస్నాబ్రూక్, పిన్నెబర్గ్, నిద్దా, కోల్న్, మహదీ-అబాద్, ఫ్లోర్‌షీమ్, న్యూస్ మరియు వీన్‌గార్టెన్.

అమరత్‌ల స్థానం క్రింది విధంగా ఉంది: 1వ స్థానంలో హాంబర్గ్, తర్వాత ఫ్రాంక్‌ఫర్ట్, డైట్‌జెన్‌బాచ్, గ్రాస్-గెరౌ, వైస్‌బాడెన్, మోర్ఫెల్డెన్ వాల్‌డ్రోఫ్, రీడ్‌స్టాడ్ట్, రస్సెల్‌షీమ్, డార్మ్‌స్టాడ్ట్ మరియు మ్యాన్‌హీమ్.

యు.కేలోని మొదటి ఐదు ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఇస్లామాబాద్ 1వ స్థానంలో ఉంది, తరువాత బైతుల్-ఫుతుహ్, ఫజల్ మసీదు, మిడ్‌ల్యాండ్స్ మరియు బైతుల్ ఎహ్‌సాన్ లుఉన్నాయి. యు.కే లోని పెద్ద చాప్టర్‌లలో టాప్ 10 స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: వోర్సెస్టర్ పార్క్ 1వ స్థానంలో, ఫర్న్‌హామ్ 2వ స్థానంలో, ఇస్లామాబాద్ 3వ స్థానంలో, సౌత్ చీమ్, వాల్సాల్, ఆష్, గిల్లింగ్‌అమ్, బ్రాడ్‌ఫోర్డ్ నార్త్, ఎవెల్ మరియు ఆల్డర్‌షాట్ సౌత్.

మొత్తం సేకరణ పరంగా, అమెరికాలోని జమాత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 1వ స్థానంలో మేరీల్యాండ్, నార్త్ వర్జీనియా, లాస్ ఏంజిల్స్, సీటెల్, చికాగో, డెట్రాయిట్, సౌత్ వర్జీనియా, డల్లాస్, సిలికాన్ వ్యాలీ, ఓష్కోష్, నార్త్ జెర్సీ, హ్యూస్టన్ మరియు సెంట్రల్ జెర్సీలు ఉన్నాయి.

మొత్తం సేకరణకు సంబంధించి, కెనడాలోని స్థానిక అమరత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: వాఘన్, కాల్గరీ, పీస్ విలేజ్, బ్రాంప్టన్ వెస్ట్, వాంకోవర్, టొరంటో వెస్ట్, బ్రాంప్టన్ ఈస్ట్ మరియు టొరంటో.

జమాత్‌ల స్థానాలు – మొదట అమరత్‌లు, ఇప్పుడు అది జమాత్‌లు – ఈ క్రింది విధంగా ఉన్నాయి: హామిల్టన్ మౌంటైన్ 1వ, ఎడ్మంటన్ వెస్ట్, హదీకా అహ్మద్, హామిల్టన్, బ్రాడ్‌ఫోర్డ్ ఈస్ట్, ఆలో వెస్ట్, ఆలో ఈస్ట్, మాంట్రియల్ వెస్ట్, రెజీనా, మాంట్రియల్ ఈస్ట్, మార్కం, లాయిడ్‌మిన్‌స్టర్ మరియు సడ్‌బరీ.

పాకిస్తాన్‌లో మొత్తం సేకరణ పరంగా, ఈ క్రింది విధంగా ఉన్నాయి: లాహోర్ 1వ, 2వది రబ్వా మరియు 3వది కరాచీ. చాలా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, పురోగతి ఉండడాన్ని మనం చూస్తున్నాము. వ్యతిరేకత కొత్త శిఖరాలకు చేరుకున్నప్పటికీ, జమాత్ సభ్యులు త్యాగాలు చేస్తూనే ఉన్నారు. వ్యాపారాలు, ఉపాధి కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయినప్పటికీ, వారు తమ త్యాగాలను పెంచుతూనే ఉన్నారు. వారు తమ విశ్వాసంలో దృఢంగా ఉన్నారు. బాగా సంపాదించే

వారు చాలా మంది విదేశాలకు వెళ్లారు, అయినప్పటికీ, పాకిస్తాన్‌లోని అహ్మదీలు గొప్ప త్యాగాలు చేశారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ జమాత్‌ను ప్రత్యర్థుల చెడు నుండి రక్షించి వారిని సురక్షితంగా ఉంచుగాకా!.

పాకిస్తాన్‌లోని జిల్లాల్లో సమర్పించబడిన త్యాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మొదటిది ఫైసలాబాద్, తరువాత గుజరాత్, గుజ్రాన్‌వాలా, సర్గోధా, ఉమర్‌కోట్, హైదరాబాద్, సియాల్‌కోట్, హఫీజాబాద్, కోట్లి ఆజాద్ కాశ్మీర్ మరియు ఖుషబ్.

మొత్తం సేకరణ పరంగా, పాకిస్తాన్‌లోని స్థానిక జమాత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: దార్-ఉల్-జిక్ర్ లాహోర్, అల్లామా ఇక్బాల్ టౌన్ లాహోర్, బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, అజీజాబాద్ కరాచీ, మొఘల్‌పురా లాహోర్, గుజ్రాన్‌వాలా షెహర్, క్వెట్టా, లోధ్రాన్, రహీం యార్ ఖాన్, కరీం నగర్ ఫైసలాబాద్.

చిన్న జమాత్‌ల స్థానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఖోఖర్ ఘర్బీ, గోట్ షరీఫాబాద్, చావిందా, సంఘర్, ఖరియన్, బాదిన్, పిండి భాగో, దార్ అల్-ఫజల్ కున్రి, ఖైర్‌పూర్ మరియు చక్వాల్.

భారతదేశంలోని మొదటి పది రాష్ట్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: కేరళ 1వ స్థానంలో, తరువాత తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, బెంగాల్, మహారాష్ట్ర మరియు ఢిల్లీ. మరియు మొదటి 10 ప్రావిన్సులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: హైదరాబాద్ 1వ స్థానంలో, ఖాదియన్ 2వ స్థానంలో, కాలికట్, కోయంబత్తూర్, మంజేరి మేలపాళయం, బెంగళూరు, కోల్‌కతా, కెరాంగ్ మరియు కరులై.

ఆస్ట్రేలియాలోని మొదటి పది జమాఅత్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మెల్‌బోర్న్ లాంగ్ వారెన్, మార్స్‌డెన్ పార్క్, మెల్‌బోర్న్ బెర్విక్, పెర్త్, పెన్రిత్, అడిలైడ్ వెస్ట్, మెల్‌బోర్న్ క్లైడ్, మెల్‌బోర్న్ ఈస్ట్, కాంప్‌బెల్‌టౌన్ మరియు కాన్‌బెర్రా. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి త్యాగాలను స్వీకరించుగాకా!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. : "చందా (ఆర్థిక విరాళాలు) ఈ జమాఅత్‌తో ప్రారంభమైన విషయం కాదు. అంటే, నేను చందాల వ్యవస్థను ప్రారంభించలేదు. నిజానికి , ప్రవక్తల కాలంలో కూడా, అవసరమైన సమయాల్లో ఆర్థిక విరాళాలు సేకరించబడ్డాయి. ఒకానొక కాలంలో చందా ఆవశ్యకతను తెలియజేయగా ప్రజలు తమ ఇంటి సంపద మొత్తాన్ని సమర్పించిన ఉదంతాలు ఉన్నాయి. దైవ పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ఒకరు తమ సామర్థ్యం ప్రకారం చందా చెల్లించాలి. ఎవరు ఏ స్థాయిలో తీసుకవస్తారో చూడాలనే ఉద్దేశంతోనే హుజూర్ (స) అలా తెలిపారు. అబూ బకర్ రజి తన సంపదనంతా తీసుకొచ్చి సమర్పించగా, ఉమర్ రజి తన సంపదలో సగం మాత్రమే తెచ్చాడు. హుజూర్ (స) ఇలా అన్నారు, 'మీ శ్రేణులలో ఉన్న తేడా కూడ ఇదే.'

హుజూర్ (అ) ఇలా తెలిపారు. అనుచరులకు ముందుగానే దీని గురించి బోధించబడింది: **లన్‌తనాలుల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** (ఆలే ఇమ్రాన్: 93) 'ఈ వచనం ఆర్థిక విరాళాలు ఇవ్వడంను మరియు సంపద పంపిణీ గురించి నొక్కి చెబుతుంది మరియు సూచిస్తుంది. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో చేసిన నిబంధన, దీనిని నెరవేర్చాలి. ఈ ప్రమాణాన్ని ఉల్లంఘించడం ద్రోహం అవుతుంది."

**(మాల్ఫుజాత్, సంపుటి 6, పేజి 42, ఎడిషన్ 1984)**

మరొక చోట, హుజూర్ (అ) ఇలా పేర్కొంటున్నారు: "ఒక వ్యక్తి ఒంటరిగా ఏమీ సాధించలేడు. సమిష్టి సహాయంలోనే శుభములు ఉన్నాయి. గొప్ప సామ్రాజ్యాలు కూడా చివరికి ఆర్థిక విరాళాలపై నడుస్తాయి. ఒకే తేడా ఏమిటంటే, ప్రపంచ సామ్రాజ్యాలు బలవంతంగా పన్నులు విధించి వాటిని వసూలు చేస్తాయి, అయితే ఈ సందర్భంలో, మనం దానిని ఒకరి ఇష్టానికి మరియు ఉద్దేశ్యానికి వదిలివేస్తాము. ఆర్థిక విరాళాలు అందించడం అనేది విశ్వాసం పెరుగుదలకు దారితీస్తుంది మరియు ఇది ప్రేమ మరియు నిజాయితీతో కూడిన చర్య."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పేజ 42-43, ఎడిషన్ 1984)**

మరొక చోట,హుజూర్ (అ) జమాత్‌కు శుభవార్త ఇస్తూ ఇలా అన్నారు: "సంతోషించండి, ఎందుకంటే అల్లాహ్ సాన్నిధ్యాన్ని పొందే క్షేత్రం ఖాళీగా ఉంది. ప్రతి జాతి ప్రపంచం ప్రేమలో మునిగి ఉంది. దేవుణి ప్రసన్నతను పొందే అంశంను గూర్చి ప్రపంచానికి తెలియదు. కావున ఈ ద్వారంలోకి పూర్తి శక్తితో ప్రవేశించాలనుకునే వారికి, వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి మరియు దేవుని ప్రత్యేక అనుగ్రహాన్ని పొందే అవకాశం ఉంది. దేవుడు మిమ్మల్ని వృథా చేస్తాడని అనుకోకండి. మీరు దేవుని చేతితో భూమిలో విత్తబడిన విత్తనం. సర్వశక్తిమంతుడైన దేవుడు విత్తనం పెరిగి వృద్ధి చెందుతుందని మరియు దాని కొమ్మలు అన్ని దిశలలో వ్యాపించి, గొప్ప వృక్షంగా మారుతుందని చెబుతున్నాడు. కాబట్టి, దేవుని వాక్కును విశ్వసించేవాడు మరియు దారిలో వచ్చే పరీక్షలకు భయపడనివాడు ధన్యుడు." (రిసాలా అల్-వసియ్యత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 20, పేజీలు. 308-309)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయ వల్ల, ప్రజలు దీనిని అర్థం చేసుకున్నారు మరియు త్యాగాలు చేస్తూనే ఉన్నారు, తద్వారా ఆయన ఆశీర్వాదాలను పొందుతున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కోరికల ప్రకారం మనం త్యాగాలలో రాణించడానికి అల్లాహ్ మనకు సహాయం చేయుగాకా!. మన ఆర్థిక త్యాగాలతో పాటు, మన ఆధ్యాత్మికతను మెరుగుపరచుకోవడానికి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి కూడా మనం కృషి చేయాలి. ఆర్థిక త్యాగాలలోనే కాదు, ప్రతి పరిస్థితిలోనూ, నిజమైన ముస్లింను ప్రతిబింబించే ఆ ఆచరణాత్మక ఉదాహరణను మనం ప్రదర్శించాలి. ఇది సాధించినప్పుడు, ఇన్షా అల్లాహ్ జమాత్ పురోగతిని మనం చూస్తాము మరియు ఇన్షా అల్లాహ్ మునుపటి కంటే గొప్ప విజయాలను మనం చూస్తూనే ఉంటాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలను మనం చూస్తూనే ఉంటాము మరియు శత్రువులు విఫలమై నిరాశ చెందడాన్ని మనం చూస్తాము. ఈ సమయాలను మనం చూసే ఆ రోజును అల్లాహ్ త్వరలో తీసుకురావాలి.

ఆర్థిక త్యాగాలు చేసిన వారందరికీ అల్లాహ్ ప్రతిఫలమిచ్చుగాకా! మరియు వారి సంపద మరియు జీవితాలను ఆశీర్వదించుగాకా! మరియు వారు ఎల్లప్పుడూ తమ జీవితాలను ఉత్తమ రీతిలో గడుపుదురు గాకా!. వారి పిల్లలు మరియు భవిష్యత్ తరాలు వారి కళ్ళకు ఆనందంగా మారాలి గాకా!. వారు అల్లాహ్ సామీప్యతలో పెరుగుతూనే ఉండాలి. అల్లాహ్ దానిని అలా చేయుగాకా!.

జుమ నమాజ్ తర్వాత, నేను రెండు అంత్యక్రియల ప్రార్థనలను చదివించుతాను. ఒకటి ప్రత్యక్ష అంత్యక్రియ, ఇది గౌరవనీయమైన అమీనా చక్మాక్ సాహి సాహిబా గారిది. ఆమె దివంగత ముబారక్ సాహి సాహిబ్ భార్య. ఆమె టర్కిష్ సంతతికి చెందినది. ఆమె ఇటీవల 75 సంవత్సరాల వయసులో మరణించింది ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఆమె ఒక మూసియా. ఆమె టర్కీలోని ఇస్తాంబుల్ నుండి వచ్చింది మరియు జలాల్ షమ్స్ సాహిబ్ అక్కడ చదువుతున్నప్పుడు అహ్మదీయత్‌ను అంగీకరించింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యసంధతపై పూర్తి విశ్వాసం కలిగి ఉండటంతో, ఆమె హృదయపూర్వకంగా అహ్మదీయత్‌ను అంగీకరించింది. ఆమె చాలా భక్తిగల మహిళ మరియు తాను ఇస్తాంబుల్‌లో మొదటి అహ్మదీ మహిళ అని స్వయంగా రాసుకుంది. ఆమె హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ రాబేహ్ రహ్మ గారితో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించింది మరియు విశ్వాసం మరియు విధేయతలో బలపడుతూ ఉంది. ఎం.టి.ఏ ప్రసారం ప్రారంభించినప్పుడు, ఆమె తన గౌరవనీయ తల్లికి అహ్మదీయత్‌ను అంగీకరించినట్లు తెలియజేయడానికి అవకాశాన్ని ఉపయోగించుకుంది మరియు ఆమెను కూడా అదే చేయమని ఆహ్వానించింది. ఆ తర్వాత ఆమె తల్లి కూడా అహ్మదీయత్‌ను అంగీకరించింది. ఆ తర్వాత ఆమె తన సోదరి, గౌరవనీయురాలు, ముహమ్మద్ ఒందుర్ సాహిబ్ భార్య అయిన సమా సాహిబాకు కూడా బోధించింది మరియు ఆమె కూడా బైఅత్ చేసింది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, అహ్మదీయత్ ఈ కుటుంబంలో వ్యాపించింది.

మృతురాలు 1990లో వసియ్యత్ పథకంలో చేరారు, తద్వారా వసియ్యత్ పథకంలో చేరిన మొదటి టర్కిష్ మహిళ అయ్యారు. తరువాత, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ రాబేహ్ రహ్మగారు వారిని లజ్నా టర్కీ అధ్యక్షురాలిగా నియమించారు. ఈ విధంగా, టర్కీలోని లజ్నాకు మొదటి అధ్యక్షురాలిగా గౌరవం కూడా ఆమెకు లభించింది. ఆమె ఎం.టి.ఏ చూసినప్పుడు, ఆమె టర్కిష్ అనువాదాన్ని అందించాలని కోరుకుంది. ఆమె ఈ కోరికను వ్యక్తం చేసింది మరియు 1995లో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ రాబేహ్ రహ్మ గారు ఆమెను యు.కే కు పిలిచి ఈ పనిని ఆమెకు అప్పగించారు మరియు ఆమె టర్కిష్ భాషలోకి అనువదించడం ప్రారంభించింది. 1996లో, ఆమె తన జీవితాన్ని అంకితం చేసింది. ఈ విధంగా, ఆమె ఇస్లాం మరియు అహ్మదీయత్ కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మొదటి టర్కిష్ మహిళ అయ్యారు.

ఆమెకు చెందిన ఒక వ్రాతపూర్వక ప్రతి లభించింది. అందులో ఆమె ఇలా రాసింది, "నేను నా చివరి శ్వాస వరకు ఇస్లాం అహ్మదీయత్ కోసం పని

చేస్తానని ప్రతిజ్ఞ చేసాను." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో ఆమె ఈ ప్రతిజ్ఞను అద్భుతమైన రీతిలో నెరవేర్చింది మరియు తన చివరి రోజు వరకు జమాత్‌కు సేవ చేస్తూనే ఉంది.

తన భద్రతా విభాగంలో సభ్యుడైన ముబారక్ సాహి సాహిబ్ గారి మొదటి భార్య చనిపోవడంతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారు అమీనా సాహిబా గారి వివాహం ముబారక్ సాహి సాహిబ్ గారితో జరిపించారు. అమీనా సాహిబా ఈ బంధాన్ని అద్భుతమైన రీతిలో గౌరవించారు మరియు తన భర్త పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకున్నారు. ఆమె పవిత్ర ఖురాన్‌ను టర్కిష్ భాషలోకి అనువదించింది మరియు ఖులాఫా యొక్క ఇతర పుస్తకాలు మరియు ప్రసంగాలను కూడా అనువదించింది.

ఆమె బావ గారైన మెహ్మెత్ ఆండర్ సాహిబ్, ఆమె సద్గుణాలను ప్రస్తావిస్తూ, "ఆమె చాలా ఉదార స్వభావం గల మహిళ. ఆమె పరిజ్ఞానం, ఉల్లాసమైన స్వభావం మరియు ఆధ్యాత్మికత ముఖ్యంగా గమనార్హం. ఆమె ఇస్లాం మరియు అహ్మదీయత్ సేవలో ముందంజలో ఉంది. ఆమె తన జేబులో ఉన్న డబ్బును జమాత్ మార్గంలో ఖర్చు చేసేది. ఇస్తాంబుల్‌లో తన తల్లితో నివసిస్తున్నప్పుడు, ఆమె తన ఇంటిని జమాత్ కార్యక్రమాల కోసం ఉపయోగించింది. ఆమె తల్లి మరణానంతరం, ఆ ఇంటిని మసీదుగా ఉపయోగించడం ప్రారంభించింది మరియు ఆమె దానిని జమాత్‌కు బహుమతిగా ఇచ్చింది. ఆమె ఫజర్ నమాజ్ వరకు క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ చేసి పవిత్ర ఖురాన్ పఠించేది.

ఆమె ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ, ఆమె తన చివరి శ్వాస వరకు తన జీవిత అంకితభావాన్ని నమ్మకంగా నెరవేర్చింది. ఆమె ఎప్పుడూ ఇలా చెప్పేది, "మేము ఇమామ్ మహదీని చాలా ఆలస్యంగా గుర్తించాము మరియు అంగీకరించాము, కాబట్టి మనకు వృధా చేయడానికి సమయం లేదు. మనం చాలా కష్టపడి పనిచేయాలి." ఆమె ఎల్లప్పుడూ ఖిలాఫత్‌తో విధేయతతో కూడిన సంబంధాన్ని కొనసాగించింది మరియు "ఖలీఫాను వ్యక్తిగత సమస్యలతో ఇబ్బంది పెట్టాల్సిన అవసరం లేదు, బదులుగా, మనమే వాటిని పరిష్కరించుకోవాలి.'" అని సూచించేవారు. అల్లాహ్ ఆమెను మన్నించుగాకా! మరియు దయను ప్రసాదించి, ఆమె స్థానాన్ని ఉన్నతీకరించుగాకా!.

రెండవ అంత్యక్రియ నార్వేకు చెందిన మహమూద్ అహ్మద్ అయ్యాజ్ సాహిబ్ గారిది. వారు ప్రస్తుతం నాజిర్ ఇషాత్ రబ్వాగా పనిచేస్తున్న ఖ్వాజా మసూద్ సాహిబ్ యొక్క అన్నయ్య. ఆయన ఇటీవలే మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు ఒక మూసీ. అతని జ్ఞాపకార్థం అతని భార్య మరియు ఒక కుమారుడు జీవించి ఉన్నారు. వివిధ సమయాల్లో జమాత్ కు సేవ చేసే అవకాశం ఆయనకు లభించింది. ఆయన నార్వేలో కార్యదర్శి ఉమూర్-ఎ-ఖరిజాగా చాలా కాలం పాటు పనిచేశారు. వివిధ సమయాల్లో నార్వే యొక్క తాత్కాలిక అమీర్‌గా పనిచేసే అవకాశం కూడా ఆయనకు లభించింది. కొంత కాలం వారికి రబ్వాలో జీవితం గడిపే అవకాశం లభించింది. నార్వేలోని పరిస్థితుల కారణంగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారు అతన్ని నార్వేలో సేవ చేయడానికి తిరిగి పంపారు. అతనికి జమాత్ సాహిత్యం గురించి గొప్ప పరిజ్ఞానం ఉంది. కళాశాలలో తన తొలినాళ్లలో, ఇతర పుస్తకాలతో పాటు, అతను తఫ్సీర్-ఎ-కబీర్ పఠనాన్ని కూడా పూర్తి చేశారు. అంటే, అతను తన యవ్వనంలో దానిని చదివాడు. అతను జమాత్ పుస్తకాలను మరియు జమాత్ వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్‌లను క్రమం తప్పకుండా చదివేవాడు.

అతని ఆత్మ ఖిలాఫత్ పట్ల గొప్ప ప్రేమతో నిండిపోయింది మరియు ఖిలాఫత్‌తో బలమైన బంధాన్ని కలిగి ఉంది. అతను చాలా సరళమైన స్వభావాన్ని కలిగి ఉన్నాడు మరియు చాలా దయగల మరియు విశ్వాసపాత్రుడైన వ్యక్తి. అతను ఎల్లప్పుడూ తన చందాలను సమయానికి మరియు నిర్దేశించిన ప్రకారం చెల్లించేలా చూసుకునేవాడు. అల్-వసియాత్ పథకంలో విద్యార్థి దశలోనే ప్రవేశించే అదృష్టం అతనికి కల్గింది. అతను క్రమం తప్పకుండా నమాజ్‌లు మరియు ఉపవాసాలను కొనసాగిస్తుండేవారు. మరియు తహజ్జుద్ నమాజ్‌లను కూడా చదివేవారు. అతను అల్లాహ్ మరియు అతని దాసుల యొక్క హక్కులను నెరవేర్చాడు. అతను చాలా వినయపూర్వకంగా ఉండేవారు. మరియు అతని ముఖ్యమైన లక్షణాలలో అతని ఉన్నత స్థాయి గౌరవం ఉంది. అతను అంతర్గత మరియు బాహ్య స్వచ్ఛతను కలిగి ఉన్నాడు. అల్లాహ్ ఆయనను మన్నించుగాకా!.మరియు కరుణను ప్రసాదించుగాకా!. వీరి జనాజ నమాజ్‌ను కూడ ప్రత్యక్ష జనాజ నమాజ్‌తోనే చదువించడం జరుగుతుంది. **(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 29 నవంబర్ 2024, పేజి 2-8).**

**(గత సంచిక తరువాత)**

క్రీ.శ.628, హిజ్రీ7వసంవత్సరంలో, దైవప్రవక్త (స) జాతిర్రిఖా యుద్ధానికి వెళ్ళారు. హుజూర్ సల్లల్లాహ్ అలైహి వసల్లం సహచరులతో కలిసి తిరిగి వస్తున్న సమయంలో మార్గ మధ్యలో ఒక చెట్టు క్రింద సేదతీర్చుకోవడం కోసం కూర్చున్నారు. హుజూర్ (స) ఖడ్గమును ఒక మరొక చెట్టుకు వ్రేలాదిసారు. హజ్రత్ జాబిర్ (ర) వివరిస్తున్నారు, మేము కూడా నిద్రలోకి జారుకున్నము. అప్పుడు ఒక్కసారిగా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వరం వినిపించింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను పిలుస్తున్నారు. మేము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ ఒకశత్రువు నిలబడి ఉన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలియ జేశారు. నేను నిద్రపోయినప్పుడు ఈశత్రువు నన్ను నిద్ర నుండి మేల్కొపాడు. ఆ సమయంలో నా ఖడ్గము అతని చేతిలో ఉన్నది. అతడు నాతో నా నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహ్ - అల్లాహ్ - అల్లాహ్ " అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ ఖడ్గము ఆ శత్రువు చేతిలో నుండి క్రింద పడిపోయింది. అతడు ఏమి చేయలేక పోయాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గమును తీసుకున్నారు. ఆపై ఆ శత్రువును ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు కాపాడుతారు? అని అడిగారు. అప్పుడు ఆ శత్రువు మీరే నన్ను క్షమించాలి అని సమాధానం ఇచ్చాడు." (బుఖారి కితాబుల్ మఘాజి, బాబు ఘజవతు జాతిర్రికాఇ)

శ్రోతలారా, దైవప్రవక్త (స) తన అల్లాహ్‌పై పూర్తి విశ్వాసంను కలిగి ఉన్నారు. ఆ అల్లాహ్‌యే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ శత్రువు యొక్క కీడు నుండి రక్షించాడు. అందుకు భిన్నముగా చూసినచో ఆ శత్రువుకు ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై విశ్వాసం లేకుండెను. అందుకే అతడు ఎలాంటి రక్షకుడిని పొందలేదు. తన మోక్షం కోసం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభ్యర్థించుకున్నాడు. ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిన విధానంనకు అనుగుణముగా అనుసరిస్తూ ఏ విశ్వాసుడైతే అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గియుంటాడో అతడిని అల్లాహ్ తాలా అన్ని రకాల ఆపదల నుండి కాపాడుతాడు.

అదే విధముగా మరొక ఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర నుండి మీ ముందు ప్రస్తావించుతాను.

1904 మరియు 1905వ సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కరందీన్ వ్యాజ్యము విషయంలో గుర్దాస్‌పూర్‌లో ఉన్నారు. ఒక అనుచరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి వచ్చి న్యాయమూర్తి మిమ్ములను శిక్షించి, జైలులో బంధించాలనే నిర్ణయంతో ఉన్నాడు. ఈ వ్యాజ్యములో మీరే అతని బలి అని కూడ అతడు భావిస్తున్నాడు అని తెలిపారు. అనుచరుడు మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే నేను బలి అనే పదాన్ని పలికానో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పడుకున్న చోట నుండి ఒక్కసారిగా లేచి కూర్చున్నారు. ఆపై ఇలా అన్నారు. నేను బలిని కాదు. నేను సింహాన్ని. అది కూడ సాధారణ సింహాన్ని కాదు, అల్లాహ్ యొక్క సింహాన్ని. దేవుని సింహంపై చేయి వేసేంత ధైర్యం ఉన్నదా? అని అన్నారు.

**(సీరతుల్ మహ్దీ, భాగం 1, పేజి 87, కథనము 107)**

మరల ఇలా తెలిపారు.

దైవజనులకు సవాలు విసరం అంత మంచిది కాదు.

సింహంపై చేయి వేయకు ఓ ఏడుపుగొట్టువాడా!

సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తమ అల్లాహ్ సంరక్షణపై పూర్తి నమ్మకం, విశ్వాసం ఉన్నది. వారి నిష్కాపరతయే వారిని ఎల్లవేళలా కాపాడుతుంది. ఈ నడవడికనే ప్రతి అహ్మదీయుడు అనుసరిస్తూ అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని పెంచుకోవాలి. అలాంటివారినే అల్లాహ్ తాలా కాపాడుతాడు. ఇందుకు భిన్నముగా చూసినచో అల్లాహ్ తాలా ఉనికినే వ్యతిరేకించేవారు ఇలాంటి పరిస్థితులలో తమను తాము ఒంటిరి వారిగా, ఏకాకిగా, నిస్సహాయులుగా మిగిలి పోతారు.

**నేరాలకు పాల్పడకుండా దూరంగా ఉండడం.**

నేరాలను నిరోధించడానికి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి, కానీ నేరాలను నిరోధించడంలో అవి పూర్తిగా విజయవంతం కావు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను విశ్వసించే వ్యక్తులు మరియు సమాజం అతని ఆదేశాలను మరియు ఏదైనా ఆదేశాన్ని పాటించడం తమ కర్తవ్యంగా భావించేవారు ఏ చిన్న ఆదేశమునైన పాటించకపోవడాన్ని పాపంగా భావిస్తారు. మరియు వారి అసలైన యజమాని ఎక్కడ కోపగించుకుంటాడో అని వారు భయపడతారు. అంతేగాకా వారు ఏదైన తప్పు చేసినచో చట్టం తమపై చట్ట పరమైన చర్య తీసుకున్నా? లేదా? సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అట్టి తప్పుకు తప్పకుండా చర్యతీసుకుంటాడని వారు నమ్ముతారు. కాబట్టి వారు ప్రతి చిన్న చిన్న తప్పులు కూడ జరుగకుండా జాగ్రతలు తీసుకుంటారు.

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అరబ్బులు మద్యపానం చేసేవారు, మరియు కొన్ని తెగలలో, మద్యం సేవించడానికి ఐదు ప్రత్యేక సమయాలను నియమించుకున్నారు. ఎక్కువ మద్యపానం చేయడం ఒకగొప్ప తనంగా భావించేవారు. తమ కవితలలో ఈవిషయాలను చాలా గర్వంగా ప్రస్తావించేవారు. కాని అల్లాహ్ తాలా ఎప్పుడైతే మద్య పానాన్ని నిషేధించినాడో, వెంటనే దానిని విడిచిపెట్టారు.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: ఒకరోజు మదీనాలో కొంతమంది సహచరులు అబూతల్హా ఇంట్లో మద్యం తాగుతున్నారు. నేను వారికి మద్యం అందిస్తున్నాను. ఇంతలో వీదిలో నుండి ఎవరో ఒక వ్యక్తి ఇలా ప్రకటన చేస్తూ వెళ్ళుతున్నాడు. నేటి నుండి మద్యపానం పూర్తిగా నిషేధించబడిందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించింది. మద్యం త్రాగేవారిలో ఒకరు ముందుగా ఎవరైన వెళ్ళి ఈ ప్రకటన నిజమైనదా? కాదా? తెలుసుకోని రండి అని అన్నాడు. కాని మరి కొందరు మాత్రం అలా ముందుగా మద్యపానపు కుండలను, పాత్రలను పగలగొట్టండి, మద్యం మొత్తాన్ని పారబోయండి. ఆ తరువాత ప్రకటన నిజమా? కాదా? తెలుసుకోని రండి అని అన్నారు. ఆ తరువాత నిజం తెలుసుకోగా మద్యపానం నిషేదించబడిందని తెలిపోయింది. కావున ఆ నాటి నుండి వారు పూర్తిగా మద్యపానాన్ని వదిలివేశారు. ఏ ఒక్కరు కూడ ఆ ఆలోచనను తరువాత కాలంలో ఎన్నడుకూడ మనస్సులోకి రానివ్వలేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ ఒక పద్యపు పంక్తిలో అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మయీన్‌ల విశిష్టతను తెల్పుచూ ఇలా పేర్కొన్నారు.

**తరకూ అల్ ఘబూఖ వ బదలూ మిన్ జౌఖిహి**

**జౌఖ ద్దుఆఇ బిలైలతిల్ హుజ్నీ**

అనగా వారు మద్యపానియాన్ని విడిచిపెట్టినారు, దుఃఖపు రాత్రులలో ప్రార్థన యొక్క ఆనందంతో దాని ఆనందాన్ని భర్తీ చేశారు.

శ్రోతలారా! అల్లాహ్‌ను విశ్వసించేవారికి లభించే చాలా గొప్ప ప్రయోజనం మరియు శుభము ఏమిటనగా, వారు తక్షణమే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరిస్తారు. మరియు చెడుల నుండి, పాపాలు మరియు నేరాల నుండి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తారు. కాని అన్యులు ఇలాంటి ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలను కోల్పోతారు.

**నిజాయితీ పరులు.**

సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను విశ్వసించేవారు నిజాయితీపరులు మరియు సత్యవంతులుగా ఉంటారు. అందుకు భిన్నముగా చూసినచో ఒక నాస్తికునికి మరియు కపటుడుకి సత్యం మరియు అబద్ధాల గురించి ఎలాంటి పట్టింపు ఉండదు. అల్లహ్‌ను విశ్వసించు వారు ఎలాంటి కష్టము వచ్చినా ఏ ఆపద ఎదురైనా సత్యం పలకడాన్ని వదిలి వేయరు. ఎందుకనగా వారి ముందు వారి అల్లాహ్ యొక్క ఈ ఆదేశం **వఖూనూ మఅ స్సాదిఖీన్** (తౌబహ్:119) కదలాడుతూ ఉంటుంది. అనగా సత్యవంతుల సమూహంలో చేరండి, ఎట్టి పరిస్థితుల్లోనూ నీతి మంతుల వర్గాన్ని విడిచిపెట్టడానికి ఇష్టపడకూడదు అని చెప్పబడింది.

ఈసందర్భంలో, హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రహ్మతుల్లాఅలైహి గారి ఒక సంఘటన చరిత్రలో ఈ విధముగా ప్రస్తావించబడింది. వారు విద్యను అభ్యసించడం కోసం ఇంటి నుండి బయలు దేరుతున్నప్పుడు. వారి తల్లి అతని కోటు జేబులో 80 అష్రాఫియాలను దాచి కుట్టు వేసింది. ఆపై ఆ తల్లి తన కొడుకుకు ఎప్పుడూ అబద్ధం చెప్పకూడదు అని హితబోధ చేసింది. షేక్ అబ్దుల్ ఖాదిర్ రహ్మా గారు ఇంటి నుండి బయలుదేరినారు. ఒక అడవి మార్గం ద్వారా వెళ్ళుతున్నారు. దొంగలు మరియు బందిపోట్లు వారిని పట్టుకుని నీ వద్ద ఏమైన నగదు ఉన్నదా? అని అడిగారు. అందుకు షేక్ అబ్దుల్ ఖాదిర్ రహ్మా గారు నా వద్ద 80 అష్రాఫియాన్‌లు ఉన్నాయని, వాటిని వారి తల్లి జేబ్‌లో దాచి కుట్టు వేసింది అని, ఆపై ఎన్నడు అబద్ధము ఆడకుము, అబద్ధమాడినచో అల్లాహ్‌కు కోపం వచ్చునని హితబోధ చేసిందని బదులిచ్చారు. అప్పుడు ఆ జేబును విప్పి చూడగా అందులో 80 అష్రఫీలు ఉన్నాయి. దొంగల నాయకుడు ఇలా అన్నాడు. మా తల్లిదండ్రులు , మా పెద్దవారు అల్లాహ్ ఆదేశం ప్రకారం మాకు కూడ నిజమే పలకాలని హితబోధ చేశారు. కాని మేము ఆ హితబోధను పాటించలేదు. అందుకే మేము ఈ అడవులలో తిరుగుతున్నాము. ఆ వెంటనే ఆ దొంగల నాయకుడు పాశ్చాత్తాపం చెంది, ఇకపై ఎన్నడు కూడ అసత్యం పలుకను, ఎల్లప్పుడు సత్యమే పలుకుతాను అని వాగ్దానం చేశాడు. మరల ఇలా తెల్పడం జరుగుతుంది. ఆ దొంగయే హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మా) గారికి మొదటి శిష్యుడిగా మారిపోయాడు.

ప్రియమైన శ్రోతలారా, తప్పుదారిపట్టిన వారు మరియు నేరస్థులు కూడా అల్లాహ్ ఉన్నాడని నమ్మి, అతనికి అవిధేయత చూపడం వల్ల అల్లాహ్‌కు కోపం వస్తుందని, అతడు అయిష్టపడుతాడనే నమ్మకం కల్గినచో వారు కూడ సత్యపు మరియు నిజాయితీతో కూడిన మార్గమును ఎంచుకుంటారు అనే వాస్తవం ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. కాని ఎవరికైతే అల్లాహ్‌పై నమ్మకం, విశ్వాసమే ఉండదో వారు అబద్ధాలు, మోసం, లంచం మరియు పాపాల బురద నుండి బయట పడలేరు.

ఇలాంటి మరొక విశ్వాసపు ఘటనయే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితపు చరిత్రలో మనకు లభిస్తుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు తమ పుస్తకం " అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం "లో ఈ విధముగా వ్రాసారు:

ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై తంతితపాల శాఖ వారి ద్వారా ఒక వ్యాజ్యమును మోపడం జరిగింది. ఆ వ్యాజ్యములో నేరము రుజువైనచో జరిమానాతో పాటు జైలుశిక్ష రెండూ విధించబడతాయి. ఆరోజుల్లో పోస్టాఫీసు నిబంధనల ఉల్లంఘన తరచుగా జరిగేది. కావున ప్రజలను కఠినంగా శిక్షించినచో అప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటారు అని తపాల శాఖవారు భావించేవారు. అందువలనే ఈ తపాల వ్యాజ్యము విషయంలో కూడా ఆంగ్లేయ అధికారియే స్వయముగా న్యాయస్థానానికి వచ్చి హుజూర్ (అ)కు తప్పకుండా శిక్షను విధించేలా చూడాలని వ్యాజ్యాన్ని అనుసరించేవాడు. ఈ వ్యాజ్యములో సాక్షిగా ఎవరైతే హుజూర్ (అ) ప్యాకెట్‌ను విప్పిచూశాడో అతడినే ప్రవేశపెట్టవలసి ఉండెను. ఆ ప్యాకెట్‌లో ఒక లేఖ ఉన్నది. అలా ప్యాకెట్‌లో లేఖ వ్రాసి పంపడం తపాల చట్టపరంగా నేరంగా భావించబడును. న్యాయవాదులు హుజూర్ (అ)కు ఈ కేసు నుండి బయట పడాలంటే నేను ఆ లేఖను వేరుగా పంపాను అని చెప్పండి, ఎవరికైతే ప్యాకెట్ పంపడం జరిగిందో అతడు ఫాద్రి కావున అతడు హుజూర్ (అ) వాగ్వివాదం చేశాడు కావున, ఒక రకముగా అతడు శత్రుత్వాన్ని కల్గియున్నాడు అందుకే ఇలా చేసి ఉండవచ్చును అని చెప్పినచో ఈ కారణంను తప్పకుండా స్వీకరించబడుతుంది అని సలహా ఇచ్చారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సలహాను పూర్తిగా వ్యతిరేకించారు. ఆపై ఇలా అన్నారు. నేను ఎలా అబద్ధం చెప్పగలను?. నేనే స్వయముగా ఆ లేఖను ఆ ప్యాకెట్‌లో పంపాను. ఆ ప్యాకెట్‌లో ఉన్న అంశానికి చెందిన లేఖయే కదా! అని నేను అలా పంపాను. ఈ సత్యం న్యాయమూర్తిపై ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా, తపాల అధికారి పదే పదే అభ్యర్థించిన కూడనా న్యాయమూర్తి హుజూర్ (అ)ను నిరపరాధిగా పేర్కొన్నారు. ఆపై ఇలా అన్నాడు. శిక్ష పడుతుందని తెలిసినప్పుడు ఈ వ్యక్తి తన నోటితో ఒక అబద్ధమును పలికి తనను తాను కాపాడుకోవచ్చును. కాని ఈ వ్యక్తి శిక్షకు ఏ మాత్రం భయపడకుండా అబద్ధమును పలుకకుండా నిజాన్నే తెలిపాడు. అలాంటప్పుడు నేను వారికి అస్సలు శిక్ష విధించను" అని అన్నాడు.

**(అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటటి 8, పేజి 206)**

శ్రోతలారా!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్‌పై ఉన్నటు వంటి సంపూర్ణ విశ్వాసం యొక్క ఆశీర్వాదం వలన తప్పుడు సాక్ష్యం మరియు అబద్ధాల నుండి ఎల్లప్పుడు దూరంగా ఉండేవారు అని ఈసంఘటన ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. అయితే న్యాయనిపుణులు తప్పుడు సలహాలు ఇచ్చారు. అయినా కూడ హుజూర్ అలైహిస్సలాం ఎల్లప్పుడూ దైవిక మరియు జాతీయచట్టాన్ని అనుసరిస్తూనే వచ్చారు. కాబట్టి అల్లాహ్‌ను విశ్వసించడం వల్లకలిగే మరొక ప్రయోజనం ఏమిటనగా,నా వ్యక్తి తన దేశ చట్టానికి కట్టుబడి ఉంటాడు మరియు దానిని ఉల్లంఘించకుండా ఉండటమే సర్వాధికారి అయినా అల్లాహ్ ఆదేశమని భావిస్తాడు.

అల్లాహ్ తాలా మనందరికి విశ్వాసం మరియు నమ్మకంను పెంచుకొను భాగ్యాన్ని కల్పించుగాకా! మరియు నీతి నిజాయితిలతో జీవించు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



## అసంబద్ధ ఫిర్యాదు చేయువారికి హితోపదేశం చేస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారు చేసిన ప్రసంగం.

కొందరు వ్యక్తులు, కొందరు పదవి దారులకు వ్యతిరేకముగా, పదవి దారులు కాని వారికి వ్యతిరేకముగా వారు అలా చేస్తున్నారు, ఇలా చేస్తున్నారు, ఫలాన వ్యక్తి ఫలాన నేరము చేసినాడు, ఫలానా వ్యక్తి ఇస్లాం శాసనమునకు భిన్నముగా నడుచుకుంటున్నాడు, కావున తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి. ఎందుకనగా వారు జమాఅత్‌ను అపనిందకు గురి చేయుచున్నారని ఫిర్యాదులు చేస్తుంటారు. కాని ఫిర్యాదు చేయువారిలో అధికులు తమ నామమును మాత్రం వ్రాయరు, లేదా బూటకపు పేరు వ్రాసి తప్పుడు చిరునామాలు వ్రాస్తుంటారు. ఇటువంటి వ్యక్తుల ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవు, చేపట్టరాదు కూడ. కొంత కాలం గడిచిన పిదప మరల ఫిర్యాదు చేస్తూ నేను ఫలానా వ్యక్తిని గూర్చి గతంలో వ్రాసాను, కాని నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఒకవేళ చర్యలు తీసుకొననిచో చాలా పెద్దఘోరం జరిగిపోవునని మరల వ్రాస్తుంటారు. పేర్లు వెల్లడించకుండా ఫిర్యాదులు చేసే అలవాటు పాకిస్తాన్, భారతదేశ ప్రజలలోనే అధికముగా గలదు. ఇతర దేశాల నుండి నామ మాత్రముగా వ్రాస్తుంటారు. కాని పాకిస్తాన్ దేశములో ఉన్న వారికి, ఇతరదేశాలలో ఉన్న పాకిస్తానీయులకే ఈ అలవాటు అధికముగా ఉన్నది. ఇదేమి క్రొత్త విషయం కాదు. అన్ని కాలాలలో ఇలాంటి ఫిర్యాదులు చేసే వ్యక్తులు ఉంటారు, అలాంటి వారిలోని కొందరు నేడు నాకు కూడ వ్రాస్తుంటారు. రెండవ ఖలీఫా గారి కాలంలో, మూడవ ఖలీఫా గారి కాలంలో, నాలుగవ ఖలీఫా గారి కాలంలో పేర్లు వెల్లడించకుండా ఇలాంటి ఫిర్యాదులు చేసేవారు ఉండేవారు.

ఇలాంటి ఫిర్యాదులు చేయువారిని ఉద్దేశించి రెండవ ఖలీఫాగారు ఒక సందర్భములో ఒక జుమా ప్రసంగమునే ఇచ్చిరి. ఆ ప్రసంగం ఎంతో విపులముగా, హితోపదేశముగా ఉన్నది, కావున ఇలాంటి వారి నోరు మూయించడం కోసం నేను ఆ ప్రసంగము నుండి కొంత భాగాన్ని మీముందు తెలుపెదను.

తమ పేర్లను వెల్లడించకుండా ఇలా ఫిర్యాదులు చేయువారు దాంబికులై ఉందురు లేదా అసత్యవంతులై ఉందురు. ఒకవేళ వారిలో ధైర్యము, నిజాయితీయే ఉన్నచో వారు దేనిని లెక్క చేయకపోయేవారు. వారు జమాఅత్ కోసం తమ ప్రాణమును, ధనమును, సమయమును, గౌరవమును త్యాగము చేయుటకు అనుక్షణం సిద్ధముగా ఉంటామని వాగ్దానము చేస్తారు. కాని ఎప్పుడైతే జమాఅత్ పేరు ప్రతిష్టల విషయము ముందుకు వచ్చునో అప్పుడు వారు తమ పేరు ప్రతిష్టలకు తలవంపులు రాకుండా ఉండుటకు తమ పేర్లను దాస్తుంటారు. కావున ప్రారంభములోనే పిరికితనం చూపిన వ్యక్తుల ఇతర విషయాలు కూడ తప్పేనని స్పష్టమగును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా నుడివెను. ఏదేని విషయమును గూర్చి మీకు సమాచారం అందినచో ముందుగా ఆ విషయమును పరిశీలించుము. సమాచారం అందించిన వారి మాటలనే ఆధారము చేసుకొని చర్యలు ప్రారంభించ రాదను విషయం ప్రతి వివేకికి తెలుసు. సమాచారం అందించిన వ్యక్తి వ్యక్తిత్వం ఎలాంటిదని ముందుగా వారి నుండే పరిశీలన ప్రారంభమగును. అతడు అన్ని రకాల చెడులనుండి దూరం ఉన్నాడా? లేదా? ఏదేని చెడు లక్షణానికి బానిసయై యున్నాడా? లేదా? అతని విశ్వాసం బలహీనంగా ఉన్నదా? పటిష్టముగా ఉన్నదా? ఒకవేళ అతడు బలహీన విశ్వాసాన్ని కల్గి యుండి ఇతరులపై ఆరోపణలు చేయుచున్నాడా? అని ముందుగా అతని గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది.

సాధారణముగా పదవి దారులపైన లేక ఇతరులపైన భయంకరమైన ఆరోపణలు చేయువారు ఇతరుల ద్వారా తమ ప్రయోజనాలు దెబ్బతింటాయని భావించినప్పుడే ఇంత భయంకరమైన ఆరోపణలు చేస్తుంటారు. అందుకే పరిశీలన ప్రారంభించుటకు ముందే ఆరోపణలు చేయువారు విశ్వాసియా? లేక దాంబికుడా? అని ఆలోచించడం జరుగుతుంది. కావున ఫిర్యాదు చేయువారి గూర్చి ఏ విషయము తెలియనప్పుడు వారిని ఏ కోవకు చెందిన వారిగా గుర్తించాలో అర్థం కాదు. హాం ఒకవేళ జమాఅత్‌కు భారీ స్థాయిలో నష్టము వాటిల్లుతుందని ఫిర్యాదు చేయువారు వ్రాసినప్పుడు స్వయముగా పరిశీలన ప్రారంభించెదము. అదే విధముగా ఫిర్యాదు చేయువారిని గూర్చి తెలిసినప్పుడు కూడ వారు ఏ కోవకు చెందిన వారని ముందుగా పరిశీలించడం జరుగుతుంది. ఆ తరువాత అతడు తెలిపిన విషయము ఎంత వరకు సత్యమైనది?, ఎంతవరకు అసత్యమైనదని ఆలోచించెదము. ఈ విషయంను గూర్చి గల పవిత్ర ఖుర్‌ఆన్ బోధలను వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విధముగా తెల్పిరి: పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు. ان جاءكم فاسق بنبا فتبينوا. అనగా మీ వద్దకు ఒక అవిధేయుడు ఫిర్యాదు తీసుకొని వచ్చి ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడినచో ముందుగా ఆ విషయమును పరిశీలించుము. ఆ తరువాత చర్యలు తీసుకొనుము. కాని ఫిర్యాదులు చేయువారు తమ పేరు వ్రాయకుండా స్వయముగా పాపిష్టులవడమే కాకుండా వారు వ్రాసిన విధముగానే వారి మాటను ఆమోదించి వారు ఫిర్యాదు చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని పట్టుబడుతారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: ఫాసిక్ అనే పదమునకు అర్థం కేవలం చెడ్డవాడనే కాదు. అరబి భాషలో చెడ్డవాడిని కూడ ఫాసిక్ అనే అంటారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. కాని నిఘంటువు ప్రకారం స్వభావంలో తొందరపాటు ఉన్నవారిని, ప్రతి చిన్న విషయముపై జగడమాడు తత్వం గలవారిని కూడ ఫాసిఖ్ అనే అంటారు. ఫుస్ఖ్ అనగా అల్ప విధేయత కల్గి యుండడం, విధేయతను వీడి యుండడం. ఈ విధముగా చూసినచో ఫాసిఖ్ అనగా సహకరించని వ్యక్తి, జగడమాడు వ్యక్తి అని అర్థం. ప్రజల చిన్న చిన్న తప్పిదాలను బూతద్దములో చూపించే వారిని మరియు తాను కోరిన విధముగా వారిని శిక్షించాలని కోరుకొను వ్యక్తిని, ఎలాంటి క్షమాగుణంను ప్రదర్శించని వ్యక్తిని కూడ ఫాసిఖ్ అనే అంటారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక పాత అహ్మదీ మిత్రుని గూర్చి ఇలా తెల్పిరి: ఆ మిత్రుని వినమ్రతలో ఏ మాత్రం అనుమానం లేదు. కాని చిన్న చిన్న విషయాలకే పెద్ద పెద్ద శిక్షలు విధించాలని ఆశించేవాడు. చిన్న చిన్న తప్పిదాలపై కూడ అవిశ్వాస ఆదేశాన్ని జారి చేసేవాడు. ఏదైన తప్పిదము జరిగినచో అవిశ్వాస ముద్ర వేసేవారు. అందుకు ఒక ఉదాహరణను వారి (ర) ఇట్లు తెల్పిరి, ఒకవేళ అత్తయ్యాతూ పఠించే సమయంలో తమ కుడి కాలి వేలును నిలబెట్టనిచో, ఎందుకనగా అత్తయ్యాతూ పఠించే సమయంలో కుడి కాలి వేలును నిలబెట్టవలెను. ఈ విషయం కూడ వారి దృష్టిలో అవిశ్వాస స్థాయికి చేరినదై యుండును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: నాకు మడమలో బాధ ఉన్నందున నేను కూడ అత్తయ్యాతూ పఠించే సమయంలో కుడి కాలి వేలును నిలబెట్టేవాడిని కాదు. గతంలో నిలబెట్టేవాడిని. ఒక వేళ ఆ హాఫిజ్ గారు జీవించి యుండి నన్ను కూడ చూసినచో నాపై కూడ వారు సాయంత్రము వరకు అవిశ్వాస ముద్రను వేసేవారు. ఇలాంటి వారు కూడ ఉంటారు. వారు ఎందుకు అలా ప్రవర్తిస్తారనగా అలా కాలిని నిలబెట్టడం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయము. అలా నిలబెట్టనిచో ఆ సాంప్రదాయమునకు విరుద్దమగును. ఆ విధముగా చూసినచో వారికి ప్రవక్త గారి సాంప్రదాయముపై విశ్వాసం లేదని భావించెదరు. ఒకవేళ ప్రవక్త గారి సాంప్రదాయముపైనే విశ్వాసం లేనిచో , పవిత్ర ఖురాన్‌పై విశ్వాసం లేనట్లుగును, పవిత్ర ఖుర్‌ఆన్‌పై విశ్వాసం లేనిచో అల్లాహ్‌పై విశ్వాసం లేనట్లుగును. అల్లాహ్‌పై విశ్వాసం లేనప్పుడు అది అవిశ్వాసంగా లెక్కించబడునని అలాంటి వారు వాదించుదురు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఎంత వినమ్రతను ప్రదర్శించే వారైనను వారి స్వభావంలో తొందరపాటు ఉన్నచో వారిని ఈ ఉదాహరణ క్రిందికే తీసుకవచ్చిరి. అలాంటప్పుడు పేర్లు వ్రాయకుండా, స్వయముగా విశ్వాసంలో కూడ బలహీన స్థాయిని కల్గి యుండి, ఇతరులపై ఆరోపణలు చేయుచున్నచో వారందరు ఈ అర్థములన్నింటి దృష్టా వారు ఫాసిఖ్ అని అనబడుదురు.

పేర్లు వ్రాయకుండా, తమను పరిచయం చేసుకోకుండా ఫిర్యాదులు చేయువారందరు ఇలాంటి చర్యలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు విరుద్ధమైనవని గుర్తుంచుకోవాలి. ఎందుకనగా ఫిర్యాదు చేసిన వ్యక్తిని గూర్చి ముందుగా పరిశీలన జరుపుము అని పవిత్ర ఖురాన్ ఆదేశిస్తున్నది. ఒకవేళ ఎలాంటి పరిశీలన చేయకుండానే ఫిర్యాదు చేయువారి ఆరోపణల ప్రకారం చర్యలు తీసుకోవడం ప్రారంభించనచో జమాఅత్ అభివృద్ధి వైపు ముందడుగు వేయుటకు బదులు క్షీణతవైపు పయనించును. చివరికి క్షీణించిపోవును. వర్తమాన ఖలీఫా , లేదా జమాఅత్ వ్యవస్థ ఎలాంటి పరిశీలన చేయకుండా ఇతరుల ఆకాంక్ష మేరకు చర్యలు తీసుకోవడం

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ప్రారంభించినచో జమాఅత్ అభివృద్ధి వైపు అడుగులు వేయలేదు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి నా అభిష్టము మేరకు ఫలాన వ్యక్తిని శిక్షించండి అని కోరుకోవడం జరుగుతుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఒకవేళ ఫిర్యాదు చేయు వ్యక్తి వినమ్రత గలవాడు, జాగరూకుడు, నిజాయితి పరుడని తెలిసిన కూడ వారు చేసిన ఫిర్యాదు వాస్తవికతను తెలుసుకొనుటకు పరిశీలన చేయడం జరుగుతుంది. ఒకవేళ ఫిర్యాదు చేయు వ్యక్తి నిజాయితి పరుడు, విధేయత గలవాడు, సత్యవంతుడు అని మాకు పూర్తి నమ్మకం కల్గినా కూడా మేము ఆ ఆరోపణలను గూర్చి తప్పకుండా పరిశీలన చేయించవలసి ఉంటుంది. ఆ వ్యక్తిని కూడ పరిశీలించబడును. ఎందుకనగా ఏ విషయములో ఎంత వాస్తవము ఉన్నదో కూడ తెలియాలి కదా!.

మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: ఒకసారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చేయించుచుండిరి. నమాజ్‌లో ఏదో పొరపాటు జరిగినది. వెనుక యున్న వారిలో హజ్రత్ అలి (ర) గారు కూడ ఉండిరి. వారు (ర) ఆ పొరపాటు సవరించినారు. ఈ చర్యను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడలేదు. సవరించమని నీకు ఎవరు చెప్పినారని వారిని మందలించిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విషయమును వివరిస్తూ ఈ విధముగా తెల్పిరి, వారు (స) హజ్రత్ అలి (ర) ను మందలించడంలో గల ఉద్దేశం బహుశా నీవు చేయవలసిన పెద్ద పెద్ద పనులు ఎన్నో ఉన్నాయి, నీవు వాటివైపు శ్రద్ధను కేంద్రికరించుము. ఇలాంటి చిన్న చిన్న పనులను ఇతరులు చక్కబెట్టుకోనిమ్ము. లేదా ఈ పని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పవిత్ర ఖుర్‌ఆన్ నేర్చుకునే ఖారీలు చేయవలసినది. కావున వారినే చేయనివ్వుము అని కూడ అర్థం వచ్చును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పేర్లు వ్రాయకుండా ఫిర్యాదు చేయు వ్యక్తులను గూర్చి తెల్పుచు ఇట్లనిరి: ఫిర్యాదు చేయు వ్యక్తి ఒకవేళ గొప్పవాడే అయినచో, అలాంటి వారికి నేను తెల్పునది ఏమనగా మీరు మీ బాధ్యతల వైపు శ్రద్ధ చూపుము. ఇలాంటి చిన్న చిన్న విషయాలను గూర్చి మీరు పట్టించుకోకుము. కావున ఫిర్యాదు చేయువారు తమ పేరును వెల్లడించనందున వారి స్థానము, వారి స్వభావము తెలియనందున వారికి నచ్చజెప్పలేము.

రెండవ విషయం ఏమిటనగా, అతడు పదవి దారులపై, శాఖల అధికారులపై, మహిళలపై ఎంతో పెద్ద పెద్ద ఆరోపణలను చేసెను. ఈ చర్య చాలా తప్పుడు చర్య. అంతేగాకా ఫలాన ఫలాన వ్యక్తిలో ఈ విధములైన లోపములు గలవని అతడు బహిర్గతము చేసెను. ఒకవైపు అతడు వారు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను వ్యతిరేకముగా నడుచుకొను చున్నారని వారిపై ఫిర్యాదు చేస్తున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకు వ్యతిరేకముగా నడుచుకోవడం చాలా పెద్ద పొరపాటగును. కావున ఇది చాలా పెద్ద పొరపాటుగా లెక్కించబడును. ఒకవేళ ఏ ముస్లిం వ్యక్తి అయిన పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను వ్యతిరేకముగా నడుచుకోనప్పుడు దానిని తప్పిదముగా ఎవరు భావించలేరు. కాని వారి బోధనలకు వ్యతిరేకముగా ఏ చిన్న పని చేసినను అది తప్పిదముగానే భావించబడును. మొత్తానికి ఫిర్యాదు చేయువారు ఒకవైపు ఫలానా ఫలానా వ్యక్తులు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుచున్నారని ఫిర్యాదు చేస్తూనే, అతడు చేయు ఫిర్యాదుకు గల నిబంధనలను విరుద్ధముగా ఫిర్యాదు చేస్తూ అతడు కూడ తప్పిదమునకు పాల్పడుచున్నాడు. అనేకులు ఈ విధముగానే చేస్తుంటారు. నాకు కూడ ఫిర్యాదు చేయువారు ఆ నిబంధనలను ఉల్లఘించి ఫిర్యాదు చేస్తుంటారు. వాస్తవమేమిటనగా పవిత్ర ఖురాన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయమును అనుసరించడమే ప్రధానం. ఏదేని విషయమును గూర్చి చర్చించ దల్చినచో పూర్తి ఆధారాలను ప్రవేశపెట్టుమని, పరిశీలన చేయుమని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించుచున్నది. కాని ఇక్కడ వారు తమ పేర్లనే వ్రాయనప్పుడు ఏ విధముగా పరిశీలన కొనసాగును. ఈ చర్య పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు విరుద్ధమైన చర్య అనబడును. కావున ఫిర్యాదు చేయువారే స్వయముగా పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలను ఉల్లఘించినట్లగును. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారము నడుచుకోవడమే అసలైన సత్కార్యమని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఎవరికైనను వారి ఆసక్తి వలన లేదా సమాజంలో గల వారి ఆసక్తి ప్రభావం వలన ఒక విషయం వారికి చెడుగా కనిపించవచ్చును. కాని ఆ విషయం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల ప్రకారం సరైనదే అయినచో దానిని సత్యముగానే స్వీకరించవలెను. అందులో ఎలాంటి పొరపాటు లేదు. కొందరు వారి స్వభావం మరియు ఆచార వ్యవహారాల దృష్ట్యా ప్రభావం చెంది కొన్ని విషయాలలో కఠినంగా వ్యవహరిస్తారు. అలాంటి వారు ధార్మిక ప్రయోజన నిమిత్తమేనని ఎన్ని విషయాలు తెల్పిన కూడ వాటిని పరిగణలోకి తీసుకోనబడవు. ఇందుకు వివరణగా నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి మరొక వ్యాక్యను మీముందు ప్రస్తావించెదను. గతంలో కూడ ఈ వాక్యను నేను మీ ముందు ప్రస్తావించాను. కాని ఆ వాక్య ఈ సందర్భానికి అనుకూలంగా ఉన్నందున మరల ఇచట ప్రస్తావిస్తున్నాను. ఒకరోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అమ్మ జాన్ గారితో (వారి శ్రీమతితో ) మరోచోటుకి వెళ్ళుటకు రైల్వేస్టేషన్‌కు వెళ్ళిరి. ఆ రోజులలో పరదా ఆచారాన్ని చాలా కఠినంగా ఆచరించేవారు. ధనవంతులుగా, గౌరవనీయ కుంటుంబాలకు చెందిన వారి మహిళలు ఆ రోజులలో స్టేషన్‌కు పల్లకిలలో వచ్చే సాంప్రదాయం కలదు. పల్లకికి కుడి, ఎడమ రెండు వైపుల పరాదాలు ఉండేవి. రైలు కోచ్‌ల వరకు వారిని ఆ విధముగానే పల్లకిలలో తీసుకవెళ్ళగా వారు కోచ్‌లోకి వెళ్ళేవారు. మరల పరాదాను పాటించుతూ వారిని కిటికి వైపు కూర్చోబెట్టి ఇతరులు చూడకుండా ఉండుటకు పరదాలు వేసేవారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: ఈ పరదా విధానం చాలా కఠినముగా ఉండేది. ఈ విధానము ఇస్లామీయ పరదా ఆదేశమునకు పూర్తి భిన్నమైనది, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లామీయ బోధనల అనుసారమే ప్రతి విషయమును అనుసరించేవారు. హజ్రత్ అమ్మజాన్ గారు బురఖా వేసుకోని కాలినడకకు వెళ్లే వారు. ఆ రోజు కూడ హజ్రత్ అమ్మజాన్ బురఖా వేసుకొని యుండరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారి(ర)ని వెంటబెట్టుకొని స్టేషన్ ప్లాట్‌ఫారంపై పచార్లు చేయుచుండిరి. హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం(ర) గారు మరియు హజ్రత్ మౌల్వీ హకీం నూరొద్దీన్ (ర) గారు ఇరువురు కూడ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తోడుగా స్టేషన్‌లో కూర్చుండిరి. మౌల్వీ అబ్దుల్ కరీం (ర) గారి స్వభావంలో తొందరపాటు ఎక్కువ ఉండేది. వారి దృష్టిలో పొరపాటు జరుగుచున్నది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెలుపుటకు వారు ధైర్యం చేయలేక పోవుచుండిరి. అందుకే హజ్రత్ హకీం నూరొద్దీన్ (ర) గారి వద్దకు వెళ్లి , మౌల్వీ సాబ్ ఇక్కడ ఏమి జరుగుతుంది. రేపటి పేపర్లలో మిర్జా గారు తమ శ్రీమతితో ప్లాట్ ఫాం పై పచార్లు చేయుచున్నారని సంచలనాత్మక కథనాలు ప్రచురితమగును. కావున మీరు వెళ్లి మసీహ్ మౌవూద్ (అ) గారికి నచ్చజెప్పగలరని వేడుకొనిరి. అందుకు మౌల్వీ నూరొద్దీన్ (ర) గారు నా దృష్టిలో ఇది పొరపాటు కాదు, ఒకవేళ నీకు ఏమైన అభ్యంతరం ఉన్నచో నీవే స్వయముగా వెళ్లి తెలుపుమని సలహా ఇచ్చిరి. మసీహ్ మౌవూద్ (అ) పచార్లు చేస్తూ దూరం వెళ్లిరి. మొత్తానికి మౌల్వీ అబ్దుల్ కరీం (ర) మసీహ్ మౌవూద్ (అ) వద్దకు చేరుకొనిరి. కాని తిరిగి వస్తున్నప్పుడు వారు (ర) తల దించుకొని వస్తుండిరి. సమాధానం ఏమి దొరికిందో తెలుసుకోవాలనే కుతుహలం నాలో కల్గినదని మౌల్వీ నూరొద్దీన్ (ర) గారు తెల్పిరి. అందుకే మౌల్వీ గారు సమీపంనకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏమని సమాధానం ఇచ్చినారని ప్రశ్నించితిని. అందుకు మౌల్వీ గారు, నేను హుజూర్ గారితో మీరు ఏం చేస్తున్నారు? ప్రజలు ఏ విధముగా మాట్లాడు కొందురు? అని విన్నవించుకోగానే, హుజూర్ గారు మా గూర్చి ప్రజలు ఏమను కొందురు. మిర్జా గారు తమ శ్రీమతితో పచార్లు చేస్తున్నారనే అనుకొందురు కదా!. అంతకు మించి మరేమి అనుకొందురని సమాధానం ఇచ్చిరి. అందుకు మౌల్వీ గారు సిగ్గుతో తల దించుకొని వెనుతిరిగి వచ్చిరి. హజ్రత్ అమ్మజాన్ పరదా పాటించిరి, ఆ తరువాతనే భార్య, భర్తలిరువురు పచార్లు చేయుచుండిరి. కావున ఈ విషయంలో ఎలాంటి తప్పిదము లేదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ శ్రీమతితో పచార్లు చేసేవారు. ఒక సందర్భములో ప్రజల ముందు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఆయిషా

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, - 17 APR 2025, Issue No - 16.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

(ర) ఇరువురు పరుగుపందెంలో పాల్గొనిరి. మొదట హజ్రత్ ఆయిషా (ర) విజయం సాధించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వెనుకబడిపోయిరి. మరోసారి పందెంలో పాల్గొనప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయం సాధించిరి. హజ్రత్ ఆయిషా (ర) ఓడిపోయిరి. అప్పుడు హుజూర్ (స) హజ్రత్ ఆయిషా (ర) తో, ఆయిషా తిలక్ బ తిలక్ అని తెల్పిరి, అనగా ఓటమికి బదులుగా ఓటమి. మొత్తానికి హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శ్రీమతులతో బయటకు వెళ్ళడంను తప్పుగా భావించేవారు కాదు. ఇస్లాం అనుమతించిన విషయాలలో తప్పిదాలు ఉండవు. కావున ఒక వ్యక్తి ఒకరిని నిందించుచున్నచో దాని అర్థం అతని దృష్టిలో ఆ వ్యక్తి ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఆచరించడం లేదు.

కాని హజ్రత్ ముస్లే మౌవూద్ (ర) ఫిర్యాదు చేయువారిని గూర్చి మరల ఇట్లు తెల్పిరి, వారు తమ ఉత్తరములలో ఫలానా వ్యక్తి అథమ స్థాయికి చెందిన వాడు, ఫలానా వ్యక్తి నీచుడు, అయిన కూడ మీరు అతనికి ఫలానా పదవిని అప్పగించారు అని వారి వ్యక్తి గత, కుటుంబ అంశాలపై దాడులు చేస్తారు. మరి కొన్ని నిందలు ఎలా ఉండుననగా వాటికి ఆధారముగా స్పష్టమైన సాక్ష్యాలను చూపాలని పవిత్ర ఖుర్ఆన్ ఆదేశిస్తున్నది. సాక్ష్యాలు కూడ 4 గురి సాక్ష్యాలు ప్రవేవపెట్టాలి. అప్పుడే చేయు ఆరోపణ నిజమైనదని, లేనిచో అది కేవలం ఆరోపణయేనని అందులో వాస్తవం లేదని భావించబడును. కొందరు అక్రమ సంబంధాలను గూర్చి ఫిర్యాదు చేస్తారు. ఇస్లాం ఆదేశానుసారం ఇలాంటి వ్యవహారాన్ని పరిశీలించుటకు 4గురు వ్యక్తుల సాక్ష్యములు ప్రవేశపెట్టాలి. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పవిత్ర ఖురాన్ బోధనలకు విరుద్ధముగా నడుచుకునే వారికే ధార్మిక పౌరుషం పుట్టుకొచ్చినది. పవిత్ర ఖుర్ఆన్ నివారించిన నిందలను వారు ఇతరులపై మోపుచుంటారు. కేవలం నివారించలేదు. ఇలా నిందలు మోపువారు సాక్ష్యాలు చూపనిచో వారినే శిక్షించుమని ఆదేశించిన విషయాలపై వీరు ఫిర్యాదులు చేస్తుంటారు. ఇతరులపై తప్పుడు నిందలు వేయువారికి 80 కొరడా దెబ్బలను పవిత్ర ఖుర్ఆన్ నిర్దేశించినది. మొత్తానికి ధర్మశాసనము ఈ విషయములో కఠినమైన ఆదేశమును వెలువడించినను, వీరు ఆదేశములను ఉల్లంఘిచడమే గాకా ఫలానా వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఉల్లంఘిస్తున్నాడని ఫిర్యాదులు చేస్తుంటారు. వాస్తవానికి వారే స్వయముగా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఉల్లంఘిస్తారు.

మరల వారు (ర) ఇట్లు తెల్పిరి: కావున ఫిర్యాదు చేయువారి స్థితి ఎలా ఉన్నదో గమనించుము. ముందుగా అతడు తన పేరును గోప్యముగా ఉంచుకొనును. ఆ తరువాత అందుకు కావలసిన ఆధారములను ప్రవేశపెట్టడు. ధర్మ శాసన నిబంధనల నుండి నేను స్వతంత్రుడిని కాను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వతంత్రులు కారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా ధర్మశాసనమును అనుసరించేవారు. కావున ఒక వ్యక్తి ధర్మశాసనము హెచ్చరించిన అంశాలనే ఆరోపించసాగెను. అందుకు ధర్మశాసనము నిర్దేశించిన విధముగానే సాక్ష్యాలు ప్రవేశ పెట్టబడును. కాని ఒకరు ఫలానా వ్యక్తి ఫలానా ఖురాన్ ఆదేశామును ఉల్లంఘించెను, కావున అతనిని మీరు శిక్షించండి కాని నన్ను మాత్రం ఏమి అనకూడదని వ్రాస్తుంటారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి: బాల్యములో విన్న ఒక కథ నాకు గుర్తుకు వచ్చినది. నా బాల్యములో నేను ఆ విషయం ద్వారా ఎంతో ఆనందాన్ని పొందాను. నేడు కూడ ఒకవేళ ఆ కథ గుర్తుకు వచ్చినచో నాకు నేడు కూడ చాలా నవ్వు వస్తుంది. 5లేదా 6 వ తరగతిలో ఉండేవాడిని. మా ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానం నిర్దేశిత సమయంలో చెప్పినచో ఆ విద్యార్థి ఒక్కొక్క స్థాయి ముందుకు వెళ్ళుననే ఒక నిబంధనను ఏర్పాటు చేసినాడు. మేమందరం నిలుచున్నాము. ఉపాధ్యాయుడు ప్రశ్నించగా ఒక మాతోటి విద్యార్థులలో ఒకరు సమాధానం ఇచ్చెను. మరో విద్యార్థి మాస్టర్ గారు అతను ఇచ్చిన సమాధానం సరైనది కాదు అని తెలుపెను. అందుకు మాస్టరు గారు ముందు సమాధానం ఇచ్చిన విద్యార్థిని నీవు వెనుకకు వెళ్ళుమని రెండవ విద్యార్థిని ముందుకు రమ్మని ఆదేశించెను. అందుకు ముందు సమాధానం ఇచ్చిన విద్యార్థి వెనుకకు వెళ్ళి మాస్టర్ గారు, అతడు నా తప్పును చూపుతూ, నేను తప్పుగా చెప్పిన పదాన్ని తప్పుగా ఉచ్చరించాడని తెలుపెను. అందుకు మాస్టర్ గారు మరల ఆ విద్యార్థిని యధావిధిగా ముందు వరసలో కూర్చోబెట్టెను. ఈ కథను వినిపించి వారు (ర) ఇట్లు తెల్పిరి: ఫిర్యాదులు చేయువారిది కూడ ఈ పరిస్థితియే. వారు ఇతరుల లోపాలు, తప్పిదాలను వ్రాస్తుంటారు. కాని వ్రాసే విదానము సరైనది కాదు. ఆ విధముగా వారు ఇతరులను శిక్షింపజేయుటకు ప్రయత్నిస్తూ, ప్రయత్నిస్తూ స్వయముగా శిక్షించబడుదురు. ఆ తరువాత దోషి శిక్షించరు కాని, దోషిని పట్టించిన వారినే శిక్షిస్తున్నారని గగ్గోలు పెడుతుంటారు. వాస్తవానికి ఈ విషయంలో శిక్షించేవారు ఏమిచేయగలరు. వారు కూడ ధర్మశాసనానికి కట్టుబడియే ఉంటారు. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ శాసన రాజ్యాన్ని స్థాపించదలచినచో ముందుగా మీరు అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించండి. ఇతరుల పైనే దేవుని అధికారము కొనసాగాలి. మాపై కొనసాగకూడదని ఆలోచించినచో ఈ ఆలోచన సరైనది కాదు. కావున నేను ఫిర్యాదులు చేయువారికి తెలుపునది ఏమనగా " అయ్యాజ్ ఖదరే ఖుద్ బశనాసి" అనగా అయాజ్ ముందు నీవు నీ విలువను, స్థాయిని గుర్తుంచుకో, పేర్లు దాచుకునే వారు తమ పేర్లను గోప్యముగా ఉంచుకొని ఇతరులపై ఫిర్యాదులు చేస్తుంటారు. అలాంటి వారి స్థాయి ఎక్కడున్నదో ఆలోచించుకోవాలి. అందుకే అలాంటి వారి ఆధారాలు కూడ వారు ఏ వంశమునకు చెందినవారైనను వారి ఆధారాలకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. వాస్తవానికి ఫిర్యాదులు చేయువారే స్థాయి రహితులు. మనము అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అల్లాహ్ తాలాయే మా పోషకుడు, ప్రతి ఒక్కరి పోషకుడు, అతడే అహారమును నొసంగును. అతడే పోషించును. మనము ప్రతి ఒక్కటి అల్లాహ్ తాలా నుండే పొందుచున్నప్పుడు మనము ఆరోపించువారి ఆరోపణలను కాకుండా కేవలం అల్లాహ్ తాలా ఆదేశాలపైనే నడుచుకోవాలి. నేను ముందు తెల్పినట్లుగానే ఇతరులను శాసనము ప్రకారము శిక్షించాలని ఈ ఫిర్యాదులు చేయువారు కోరుకుంటారు కాని, తమను తాము శాసన ఆదేశాల నుండి స్వతంత్రులుగా, నిర్దోషులుగా భావించుకొంటారు. తమకు తామే న్యాయ మూర్తులవుతారు. కాని వారి వాస్తవము బయటపడగానే ఇటువంటి వారికి కూడ శాసనము ప్రకారమే శిక్ష విధించబడును.

కొన్ని విషయాలలో సాక్షుల అవసరముండును. సాక్షులను ప్రవేశ పెట్టినిచో ఆ విషయమునక ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. శాసనము మరియు పవిత్ర ఖుర్ఆన్ ప్రకారమే తీర్మానము చేయబడును. అతడు అసత్య ప్రమాణము చేసి తనను తాను తప్పించుకొన్నాడని కొందరందురు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒకసారి ఇటువంటి సమస్య వచ్చినప్పుడు ఇద్దరు జగడమాడు వారు వచ్చిరి. అప్పుడు వారు (స) ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఆదేశము మేరకు నేను తీర్మాణము చేయుదును, కాని ఎవరైన అసత్య ప్రమాణములు చేసినచో వారి వ్యవహారము అల్లాహ్ చేతిలో ఉండును. అతడు వారిని శిక్షించును.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 33, పుట 265–271)

కావున ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ, తాను నిర్దేశించిన నిబంధనల మేరకే శిక్షించాలని కోరినచో అలా ఎన్నడు జరుగదు. ఫిర్యాదు చేసినప్పుడు అందుకు తీర్మాణం దేవుని నిర్దేశిత ప్రామాణికము ప్రకారమే చేయబడును. ఎక్కడైతే ఇరువురి సాక్ష్యాలను ప్రవేశపెట్టవలసి యుండునో అక్కడ ఇరువురి సాక్ష్యాలను ప్రవేశ పెట్టవలెను. ఎక్కడైతే నలుగురి సాక్ష్యాలను ప్రవేశ పెట్టవలెనో అక్కడ నలుగురి సాక్ష్యాలు ప్రవేశపెట్టవలెను. దానిని అనుసరించే పరిశీలన ముందుకు సాగును. ఆ తరువాత శిక్ష విధించబడును. అల్లాహ్ తాలా ఆదేశానుసారమే మనము మన సమస్యలలో తీర్మాణం చేయించుకొను వారుగా మారవలెను. తమ పేరు ప్రతిష్టను, ప్రాధాన్యతలను పునాదిగా చేసుకొని తమకు అనుకూలంగా తీర్పు చేయించుకొనుటకు జమాఅత్ వ్యవస్థపై మరియు వర్తమాన ఖలీఫా గారిపై ఎలాంటి ఒత్తిడిని తీసుకరాకూడదు. అల్లాహ్ తాలా ఫిర్యాదులు చేయువారికి వివేకమును ప్రసాదించు గాకా!. వాస్తవానికి జమాఅత్ వ్యవస్థకు నష్టము వాటిల్లుచున్నదని భావించినచో ధైర్యముతో ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి. ఆ తరువాత ఎదరుయ్యే ప్రతి సమస్యను ఎదురించాలి. అన్ని విధాలా న్యాయబద్ధముగా అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుచూ సున్నత్ ప్రకారము నిర్ణయము తీసుకొనుటకు మరియు వర్తమాన ఖలీఫా ద్వారా తీర్మాణము చేయుటకు నియమించబడిన వారందరిని అనుగ్రహించు గాకా!. (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz